తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
07 ఆగష్టు 2025
పేజీలు : 8

# నిషేధిత జాబితా భూములను రిజిస్ట్రేషన్ చేస్తే కఠిన చర్యలు

○ ఆ భూముల జాబితాను నవీకరించాలి ○ రిజిస్ట్రేషన్, రెవిన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి ○ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి) :** నిషేధిత భూముల జాబితా భూములను రిజిస్ట్రేషన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ భూముల జాబితాను నవీకరించాలని, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, మునిసిపల్ శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, మునిసిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరపాలని ఆదేశించారు. ప్రతి నిషేధిత జాబితా సర్వే నెంబర్లను క్రోడీకరించి, నవీకరించిన సమగ్ర జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారుల వద్ద నవీకరించిన నిషేధిత భూముల జాబితా ఉండాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు నిర్ణయించాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇంటి నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయాల్సి వస్తే సంబంధిత నిర్దిష్ట డాక్యుమెంట్లతో పాటు మునిసిపల్ లేదా గ్రామపంచాయతీ నుండి ఎన్ఓసి తీసుకోవాలని ఆదేశించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములు, ప్రభుత్వ స్థలాలు రిజిస్ట్రేషన్ చేయడం వల్ల కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల ముందు నిషేధిత జాబితా సర్వేనెంబర్ లను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు భూములు కొనుగోలు చేసే ముందు ఆ భూములు నిషేధిత జాబితాలో ఉన్నవో లేవో పరిశీలించుకోవాలని, ఎలాంటి సమస్యలు లేని భూములనే కొనుగోలు చేయాలని సూచించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలు పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, రిజిస్ట్రేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




# వేల్పూర్‌లో ఎఫ్ఆర్ఎస్ పై కలెక్టర్ ఆరా

✧ ఎంపీడీఓ, తహసీల్ పీహెచ్సీ, హైస్కూల్, గోడౌన్ల తనిఖీ

✧ భూభారతిపై రెవెన్యూ అధికారులతో సమీక్ష

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 06 (జనం సాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఫేస్ రికాగ్నైజేషన్ విధానం (ఎఫ్ఆర్ఎస్)ను ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, దానిని జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలో కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్ లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. జాతీయ నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ, వ్యాక్సినేషన్, గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షల నిర్వహణ తదితర కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని అన్నారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి చోటుచేసుకోకుండా గట్టి నిఘా ఉంచాలని, ఏదైనా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని, అలాంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కాగా, పీ.హెచ్.సీలలో బేబీ వార్మర్లు పని చేయడం లేదని తెలుసుకున్న కలెక్టర్, టీ.జీ.ఎం.ఎస్.ఐ.డీ.సీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి, వెంటనే అన్ని పీ.హెచ్.సిలలో బేబీ వార్మర్ల కు మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట కొత్తవి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని, పూర్తి స్థాయిలో అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల పంపిణీ సమయంలో టోకెన్ పద్ధతి, క్యూ విధానాలను అమలు చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషిలి చేద్దాం

## జయంతి వేడుకలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 06(జనంసాక్షి)**
తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేద్దామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని కంఠెశ్వర్ చౌరస్తా వద్ద గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య జయశంకర్ జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. తెలంగాణ సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషిని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుదాం లక్ష్మి, బుస్స ఆంజనేయులు, బుస్సాపూర్ శంకర్, బీ.సీ విద్యార్థి సంఘం నాయకుడు శ్రీనివాస్, ఎం.రాజేశ్వర్, హన్మాండ్లు, చారి తదితరులు పాల్గొన్నారు.

# పోచారం ప్రాజెక్టు నుండి నీటి విడుదల చేసిన అధికారులు, నాయకులు

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 6 జనంసాక్షి**
మండలంలోని పోచారం ప్రాజెక్టు కింద సాగుచేసిన ఖరీఫ్ పంటకు ప్రాజెక్టు గేట్లను ఎత్తి ప్రధాన కాలువ ద్వారా 150 క్యూసెక్కుల సాగు నీటి విడుదల బుధవారం చేశారు.ఈ సందర్భంగా ప్రధాన గేట్లకు ఇరిగేషన్ ఎస్సీ మల్లేష్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి,ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి,డిఈ వెంకటేశ్వర్లు,ఎమ్మార్వో శ్రీనివాస్ రావు ప్రత్యేక పూజలు చేసి నీటిని వదిలారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎస్సి మల్లేష్ మాట్లాడుతూ ఆయకట్టు రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని,ప్రధాన వెంబడి ఏలాంటి విద్యుత్ మోటర్లు పెట్టకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాంచందర్ రెడ్డి, వాసురెడ్డి, శ్రీధర్ గౌడ్,దివిటీ కిష్టయ్య, సుధాకర్, నారాయణరెడ్డి, ఇమామ్,సురేందర్ గౌడ్,శ్రీరామ్ గౌడ్,వేముల సంగయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ కు నివాళులు అర్పించిన ఏఎంసీ చైర్మన్



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏఎంసి చైర్మన్ వైనాల రాజు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొంతం శ్రీనివాస్, యూసఫ్ లల్లు, నల్లెల్లి శంకర్, ఏఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడపల్లిలో నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికసిజిఆర్ఎఫ్ చైర్మన్నారాయణ



**ఎడపల్లి, ఆగస్టు 6 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో ఈనెల 7వ తేదీన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను నిర్వహించడం జరుగుతుందని సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎ. నారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ కార్యాల యం లో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ వినియో గదారుల సమస్యలకు సంబంధించి పరిష్కార వేదికను నిర్వహించడం జరుగుతుందని అందువల్ల ఎడపల్లి, బోధన్ రూరల్, రెంజల్ మండలాల వినియోగదారులు విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా వచ్చి ఫిర్యాదు చేయాలని ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ ఏ నారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏడి ప్రభాకర్ ఏఈ వై కిషోర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## శనివారం అమావాస్య సందర్భంగా వేలంపాట నిర్వహించిన అధికారులు



**ఎడపల్లి, ఆగస్టు 6 ( జనంసాక్షి ) :** ఈనెల 23వ తేదీన శనివారం అమావాస్యను పురస్కరించుకొని దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన జాన్కంపేట్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొబ్బరికాయలు, పూజ సామాగ్రి, లడ్డు, పులిహోర సైకిల్ స్టాండ్ లకు బుధవారం ఆలయ ఈవో వేణు ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ మేరకు నిర్వహించిన బహిరంగ వేలంలో కొబ్బరికాయలు, నవధాన్యాలు, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు నిజామాబాద్ కు చెందిన జి సురేష్ 48 వేల రూపాయలకు దక్కించుకున్నారు. అలాగే లడ్డు, పులిహోర అమ్ముకొనుటగాను నిజామాబాద్ కు చెందిన జి నితిన్ 42 వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకోగా సైకిల్ స్టాండ్ నిర్వాహన కొరకు జాన్కంపేట్ గ్రామానికి చెందిన నీలం సుమన్ రూపాయలు5,500 లకు దక్కించుకున్నారు.ఈ వేలం పాటలో ఆలయ ఈవో వేణు, జూనియర్ సహాయకులు ఎన్ సుమన్, గ్రామస్తులు సుంచనకోట రాధాకిషన్ గౌడ్, చేపూర్ గ్రామ యూత్ సభ్యులు, సిబ్బంది రఘు తదితరులు పాల్గొన్నారు.

## 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి



**కథలాపూర్,ఆగస్టు 6 (జనం సాక్షి )** కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల ఉపాధ్యాయులు తపస్ రాష్ట్రంలో 317 జీవో బాధిత ఉపాధ్యా యులకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింబగిరి స్వామి.జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య లు.డిమాండ్ చేశారు.వారు బుధవారం కథలాపూర్ మండలంలోని సిరికొండ, కథలాపూర్, బొమ్మెన, తండ్రియాల, పోతారం, తక్కల్లపల్లి, దుంపేట, దూలూరు,పోసానిపేట, తదితర పాఠశాలల్లో ఆ సంఘ సభ్యత్వం నిర్వహించి మాట్లాడారు.317 జీవో కారణంగా చాలా మంది ఉద్యోగ ఉపాధ్యాయులు జిల్లా లు మారి కుటుంబాలు వీడి దూర ప్రాంతాల్లో ఇబ్బందులు పడుతూ ఉద్యోగాలు చేస్తున్నారని వీరి ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం ఒక ప్రణాళిక ఏర్పరచి వారిని స్వంత జిల్లాలకు పంపాలని కోరారు.పెండింగ్ డీఏ లను విడుదల పిఆర్సీని దసరా లోపు అమలు చేయాలని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు వంతడుపుల రవికుమార్ జిల్లా నాయకులు చంద్ర శేఖర్ రావు, అందే శివప్రసాద్, పి.రమేష్, నాగరాజు,కిష్టయ్య.తదితరులు పాల్గొన్నారు.

# వేయి రోజుల నియమాన్ని పాటించినప్పుడే తల్లీబిడ్డ క్షేమం

**ముర్రుపాలు బంగారం లాంటివి**
**ఐసిడిఎస్ బోధన్ సీడీపీవో దారోజు పద్మ**




**బోధన్, ఆగస్టు 6 ( జనంసాక్షి ) :** తల్లి గర్భం దాల్చినప్పటి నుండి రెండు సంవత్సరాల వరకు లెక్కించే 1000 రోజుల నియమాన్ని పాటించినప్పుడే తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారని బోధన్ సిడిపిఓ దారోజు పద్మ స్పష్టం చేశారు. బుధవారం బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి సమావేశం హాలులో తల్లిపాల వారోత్సవాల ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుట్టిన బిడ్డ ఎదుగుదలకు 1000 రోజులు బంగారు రోజులుగా పరిగణించడం జరుగుతుందని అందువల్ల తల్లులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరీ ముఖ్యంగా బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రు పాలు తాగించాలని తద్వారా రోగనిరోధశక్తి పెరుగుతుందన్నారు. ముర్రుపాలను తల్లి పట్టించే విధంగా ముందుగానే వారిని ప్రిపేర్ చేయాలని ఆమె కోరారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలలోనే ప్రసవించే విధంగా అంగన్వాడి టీచర్లు, ఆశాలు వారిని చైతన్య పరచడంతో పాటు అవగాహన కల్పించాలన్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు పప్పు దినుసులు అధికంగా ఉపయోగించాలని ఆమె కోరారు. అనంతరం పిల్లల వైద్యులు దీపక్ రాథోడ్ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారిని కృష్ణవేణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు నందిని, రాధికా, గోపి లక్ష్మి, గంగవేణి, ఆసియా, సౌజన్య, సావిత్రి, కొమురవ్వ, మణి, శ్రీలత, సుమలత, విజయ రాణి, ఉప వైద్యాధికారిణి డాక్టర్ సమత, మృదుల, పిల్లల వైద్యులు దీపక్ రాథోడ్, జిల్లా కోఆర్డినేటర్ రాంబాబు, నరేష్ గౌడ్, అర్జున్, లయన్స్ అయ్యప్ప సేవా ప్రతినిధులు శ్రీనివాసరావు, పోశెట్టి, పద్మ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి




**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్**

వీణవంక ఆగస్టు 6 (జనం సాక్షి) వీణవంక మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోమౌలిక వసతులు కల్పించాలని,మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని,జూనియర్ కళాశాలకు హాస్టల్ వసతి కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. బుధవారం అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి,విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇంటర్ కళాశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లను నిర్మించాలని అలాగే ఇంటర్ కళాశాలలో ఖాళీగా. ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ విద్యార్థులకుల్యాబ్స్,ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్ లాంటి పరికరాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోని ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశ బోయిన రాము యాదవ్,మండల నాయకులు పవణ్కళ్యాణ్, లక్కీ,వంశీతోపాటువిద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీ వెళ్ళిన నాయకులు



**రామగుండం, జనంసాక్షి :** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం నేడు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పాటు చేసిన మహాధర్నా కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎంపీ వంశీకృష్ణ నేతృత్వంలో ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం మధు మాట్లాడుతూ తెలంగాణ జాతి గణన దేశానికి ఆదర్శంబీసీలకు న్యాయం – తెలంగాణ నుండి దేశానికి సందేశం ఇచ్చామని బీసీ రిజర్వేషన్ బిల్లును ఆపడం దారుణమని బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

## పేదవారి స్వంత ఇల్లు కల నిజం కావాలని ప్రజా ప్రభుత్వం ఆకాంక్ష



**కథలాపూర్,ఆగస్టు 6 (జనం సాక్షి )**కథల ాపూర్ మండలంలోని దుంపేట గ్రామం లో నిర్మింపబడుతున్న 18 ఇందిరమ్మ ఇండ్లకు గాను 90 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది ఈ సందర్భంగా కథలా పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు మాట్లాడుతూ ఇంత ప్రతిష్టాత్మకంగా పేదల సంక్షేమర్థమై ప్రభు త్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా తమ స్వగ్రామం దుంపేటకు 18 ఇండ్లు నిర్మాణ దశలో ఉండగా వాటికి మన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో, అర్హులైన ప్రతి పేదవారికి స్వగృహ కళ నెరవేరాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మానానికి,90 లక్షలు మంజూరు చేశారుఔట్ల బలమని అనే లబ్ది దారురాలుకు నిన్నటిరోజున బేసిమె ట్లెవల్ ఫస్ట్ బిల్లు ఒకలక్ష రూపాయలు బ్యాంకు అకౌంట్ లో జమ అయినవి ఇందుకు లబ్ధిదారులు పూర్తి సంతో షంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అలాగే కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారని అవకాశాలుగా చేసుకొని సమయం దొరికిన పుడల్లా వారికి తోచిన అబద్ధాలు చెబుతూ 10 సంవత్స రాలు వెల్లదీశారని కానీ ప్రజలు వాటిని గమనించి బి ఆర్ స్ ను గద్దె దించి ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్ ను గెలిపించారని ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఒక్కొ క్కటిగా నెరవేరుస్తూ ప్రజాపక్ష పాతిగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇంటి కోసం నిరుపేద కుటుంబం ఎదురుచూపులు

**జమ్మికుంట, ఆగస్టు 6 (జనం సాక్షి)**జమ్మికుంట మండలంలోని జగ్గయ్య పల్లె గ్రామపంచాయతీ పరిధిలో గల రంగమ్మపల్లి లో సాదువా పద్మ – సాదువ స్వామి లకు వీరికి ఒక కుమారుడు వీరు గత కొన్ని సంవత్సరాలుగా కూలి, నాలిక చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వీరికి ఇల్లు కేటాయించబడలేదు. ఈ సందర్భంగా సాదువా పద్మ దంపతులు మీడియాతో తమ గోడును వెలబుచ్చు కున్నారు. ప్రభుత్వాలు మారిన పూరిగుడిసెలో ఉంటున్న మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేదని, నిరుపేదలైన మాకు సొంతింటి కల కలగానే మిగిలి పోతుందని, రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు తమవని, పూరి గుడిసెలో ప్లాస్టిక్ కవర్ కప్పుకొని జీవిస్తున్నామని, చీకటి పడితే విష సర్పాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

# నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

## కలెక్టర్ కు రైతు ఐక్యవేదిక నాయకుల వినతిపత్రం



**కథలాపూర్, ఆగస్టు 6,(జనం సాక్షి)**కథలాపూర్ మండలం లోని జగిత్యాల జిల్లా రైతు నాయకులు వరద కాలువకు నేరు విడుదల చేసి రైతాంగాని ఆదుకోవాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక నాయకులు జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు, పన్నాల తిరుపతిరెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ వరద కాలువ ద్వారా భూములు కోల్పోయి రైతులు, వరద కాలువలో నీరు లేకపోవడంతో ఇప్పుడు సాగుచేసిన పంటలను కూడా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వరద కాలువకు నీటిని విడుదల చేసి రైతాంగని ఆదుకోవాలని నాయకులు కోరారు.లేని పక్షంలో ఈనెల 8న కథలాపూర్ మండల కేంద్రంలో రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నాకు చేపడతామని హెచ్చరించారు.. ఇట్టి ధర్నా కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాల రైతాంగం పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి రైతు ఐక్యవేదిక నాయకులు బద్దం మహేందర్ రెడ్డి,పిడుగు ఆనంద రెడ్డి,రిక్కల తిరుపతి రెడ్డి,బందేల మల్లన్న,రిక్కల సంజీవ్,బద్దం మహిపాల్ రైతు ఐక్యవేదిక నాయకులు రైతులు పాల్గొన్నారు

# ఢిల్లీలో బీసీ ధర్నాలో ఎమ్మెల్యే ఏంఎస్ రాజ్ ఠాగూర్



గోదావరిఖని, జనంసాక్షి :బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో కాంగ్రెస్ మహాధర్నాబహుజనుల హక్కుల సాధనకు కాంగ్రెస్ పార్టీ ఘనంగా ఉద్యమించింది. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని, పార్లమెంటు, అసెంబ్లీలో వారి హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ నేడు న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ మహాధర్నా చేపట్టారు.ఈ మహాధర్నాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో బీసీ హక్కుల కోసం గళమెత్తారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, దేశ వ్యాప్తంగా బీసీ ఓటర్లకు న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు, బీసీ సంఘాల నాయకులు, ఇండియా కూటమిలో భాగమైన పార్టీ ఎంపీలు భారీగా పాల్గొన్నారు.బీసీల హక్కుల సాధన కోసం ఇది చారిత్రాత్మక దిశగా ఒక పెద్ద అడుగు అని నాయకులు అభిప్రాయపడ్డారు. దేశ రాజధానిలో బీసీల గొంతు వినిపించేలా చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

## మాల సంగం కార్యాలయంలో గద్దర్ వర్ధంతి



**రామగుండం, జనంసాక్షి :**గద్దర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా మాల సంఘం గోదావరిఖని ఆఫీసులో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని మాల సంఘం అధ్యక్షులు సోగాల వెంకటి ఆదేశాల మేరకు వర్ధంతి కార్యక్రమము జరిగింది, మర్రి ఐలయ్య జనరల్ సెక్రెటరీ అధ్యక్షతన ఈ కార్యక్రమము జరిగింది, గద్దర్ ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మర్రి ఐలయ్య, జూపాక పోశం, మాట్లాడుతూ గద్దర్ కేవలము ఒక వ్యక్తి కాదు ఆయన ఒక ఉద్యమం ప్రజల గుండెల్లో సజీవంగా ఉండే గలము అన్నారు ప్రజల కోసం సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేశారు, సామాజిక న్యాయం వర్గ సమానత్వం విద్య స్వేచ్ఛ ఉండాలని కొనియాడారు, గత ప్రభుత్వము నంది ఫిలిం అవార్డ్స్ ఇచ్చేవారు, కానీ ఇప్పుడున్న ప్రభుత్వము నంది అవార్డ్స్ తొలగించి గద్దర్ సేవలను గుర్తించి ముఖ్యమంత్రి ఈ ప్రభుత్వము గద్దర్ ఫిలిం అవార్డ్స్ ఇచ్చింది అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన పాటల ద్వారా మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గాంధీ, కే పి కుమార్, జన విజ్ఞాన పరిషత్ నాయకులు జూపాక పోశం ప్రధాన కార్యదర్శి, కొండ కుమార్, పిట్టల వెంకటి, కడమండ శ్రీహరి, మద్దెల శ్రీనివాస్, దాసరి రామస్వామి, దాసరి కిష్టయ్య, దాసరి రమేష్, నూకల మొండి, వెంకటేశ్వ పాల్గొన్నారు.

## వారంలో కమాన్ పూర్ - పెంచికల్ పేట డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తాం



మంథని, (జనంసాక్షి) : మరో వారం రోజుల్లో కమాన్ పూర్ పెంచికల్ పేట డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ మంత్రి నవీన్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీపాద విగ్రహం నుంచి పెంచికల్ పేట వరకు మూడు కిలోమీటర్ల వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్ బాబు సిఆర్ఆర్ నిధులనుంచి నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయించిన విషయం తెలిసిందే. కాగా నిధులు మంజూరై నెలలు గడుస్తున్న పనులు ప్రారంభించకపోవడంతో సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ కోలేటి మారుతి లు ఇటీవల కమాన్ పూర్ కు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి పనులు తొందరగా ప్రారంభించాలని, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సంబంధిత పంచాయతీ రాజ్ శాఖ మంథని డిఈ నవీన్ ఈ డబుల్ రోడ్డు కాంట్రాక్టర్ పులి దేవేందర్ రెడ్డి తో కలిసి పనులు చేపట్టబోయే రోడ్డును గత రెండు రోజుల క్రితం వచ్చి పరిశీలించారు. మరో వారం రోజుల్లో ఈ డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ మంథని డిఈ నవీన్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆదిలాబాద్ లో చేసిన నిర్వాహకం

## బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ సస్పెండ్



**బోధన్, ఆగస్టు 6 ( జనంసాక్షి ) :** ఆదిలాబాద్ మున్సిపల్ శాఖ కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా ఉండి చేసిన అక్రమ వసూళ్లు, అధికార దుర్యోగాన్ని దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని బోధన్ మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన జాదవ్ కృష్ణను సస్పెండ్ చేస్తూ మున్సిపల్ పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అదిలాబాద్ మున్సిపల్ పరిధిలోని భుక్తాపూర్ ప్రాంతంలోని మున్సిపల్ ఖాళీ భూములకు అనధికారికంగా డోర్ నంబర్లను కేటాయించడం జరిగిందని అలాగే మావలలో నిర్మాణం లేకపోయినా ఇంటి నంబరు జారీ చేయడం జరిగిందని, ఇందిరమ్మ కాలనీలో 50 అడుగుల రోడ్డుపై నిర్మించిన ఇంటికి నంబర్ కేటాయించి అనుమతి పొందిన చూడడం జరిగిందనే అభియోగం మేరకు విచారణ నిర్వహిం చిన మున్సిపల్ పరిపాల కమిషనర్ అండ్ డైరెక్టర్ శ్రీదేవి ఈ మేరకు బోధన్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న జాదవ్ కృష్ణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు అయితే బోధన్ పట్టణంలో విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజా మన్ననలను పొందుతున్న జాదవ్ కృష్ణ ఒక్కసారిగా సస్పెండ్ అయ్యారనే వార్త తెలిసేసరికి పట్టణ ప్రజలు షాక్ కు గురయ్యారు.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మహదేవపూర్ మండలం కిష్టారావుపేట గ్రామానికి చెందిన సింగినేని శ్రీనివాస్ కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. శ్రీనివాస్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకుడు బుధవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఏరియాలో జయశంకర్ జయంతి వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :** ఆర్జీ-1 ఏరియాలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని వేడుకలను జీఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ఆర్.జి.1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. జిఎం మాట్లాడుతూ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు, తెలంగాణాకు సంబందించిన నీరు, నిధులు, నియమాకాలు మనవి మనమే సాదించుకోవాలని అహర్నిషలు పోరాటం చేసిన మహానుభావుడని తెలిపారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. వివిధ దశలలో కొనసాగిన తెలంగాణ ఉద్యమములో మొదటి నుండి తెలంగాణ సాదనలో అహర్నిశలు కృషి చేసిన ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమములో ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఎఐటియుసి జిఎం ఆఫీస్ ఇంచార్జ్ సీనియర్ పిఒ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ అవగాహన నాటక ప్రదర్శన



**వేములవాడ గ్రామీణం ఆగస్టు 6 (జనంసాక్షి):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వేములవాడ గ్రామీణ ఎస్సై అంజయ్య పేర్కొన్నారు. సైబర్ జాగరుక్తా దివస్ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన లో భాగంగా చెక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులచే నాటక ప్రదర్శన నిర్వహించారు. చదువుకున్న వారు కూడా సరైన అవగాహన లేక సైబర్ మోసాల బారిన పడుతున్నారన్నారు. ఎంటర్టైన్ కోసం వాడే అప్లికేషన్స్ తో జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీలను షేర్ చేయడం వంటివి చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఎంఈఓ లొకిని కిషన్, జిల్లా సైబర్ సెల్ శ్రీకాంత్, వేములవాడ రూరల్ సైబర్ వారియర్ రాజశేఖర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలు

**గంభీరావుపేట ఆగస్టు 6 (సాక్షి జనం):**గంభీరావుపేట మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలను సోషల్ సైన్సెస్ విభాగము వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ, జయశంకర్ , తెలంగాణ రాష్ట్రం వెనకబాడుతనాన్ని గుర్తించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం గా ఏర్పడినప్పుడే ఆంధ్ర పాలకుల నుండి విముక్తి పొంది అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని భావించి, తెలంగాణ రాష్ట్ర సాధన కు ఎన్నో ఉద్యమాలను నిర్వర్తించి, ప్రజలందరూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మమేకమయ్యేటట్లుగా అహర్నిశలు కష్టపడి రాష్ట్ర సాధనకు రాచ బాటలు వేసిన మహొాన్నత వ్యక్తి, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్. జయ శంకర్ అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కోఆర్డినేటర్, డాక్టర్. వై. ఆంజనేయులు, ఎన్. ఎస్.ఎస్.పి ఓ పాక ధర్మపురి,కోఆర్డినేటర్ వి. వాణి, డాక్టర్ .కె.వి. బిక్షమయ్య, మనోహర్, సుచరన్, కృష్ణ ప్రసాద్, మహేష్,శైలజ, జగన్నాథం, దీపిక, భార్గవి, రవీందర్, రమ్య, అధ్యాపకులు అధ్యాపకేతర బృందంపాల్గొని, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు.



## ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త 91వ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జనంసాక్షి)**తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91 వ జయంతి వేడుకలను ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్య మ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని ,ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరంతర కృషి ,ధృడ సంక ల్పాన్ని, తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర ను తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మర్చిపోదన్నారు. తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుం డిపోయే వ్యక్తి జయశంకర్ సార్ అని, ఉద్యమకారుడి నుండి మహో పాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచార న్నారు.సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవి తాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోయారన్నారు. తెలుగు, ఉర్దూ,ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ సార్ ఆర్థిక శాస్త్రం లో పిహెచ్డి పట్టా పొంది , ప్రిన్సిపాల్ గా, రిజిస్ట్రార్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారన్నారు.1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో,సాంబార్ - ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటు లో కెసిఆర్ కు సలహాదారుగా, మార్గదర్శిగా నిలిచారన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారన్నారు.తెలంగాణ ఉద్య మం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారని, ఎమర్జెన్సీ గడ్డు రోజుల్లో ఆయన కళాశాలను నడిపి ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని నిర్బంధం నుండి కాపాడారన్నారు,ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకునిగా 1954 లో ఆయన ఫజల్ అలీ కమిషన్ కు నివేదిక ఇచ్చాడని, తెలంగాణ లోనే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడన్నారు. జయశంకర్ సార్ తన ఆస్తి ని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడని, అబ్ తొ ఏక్ హీ ఖ్యాయిస్ హై, లొ తెలంగాణ దేఖ్ నా ఔర్ మర్ జానా " ( ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి. తర్వాత మరణించాలి) అని అనేవాడని,విద్యార్థి దశ నుంచే తెలంగాణ కు జరుగుతున్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశాడన్నారు.ఆగష్టు 6 న ఆయన జయంతి జరుపుకోవడం మనందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ,దాసరి సుజాత,అంగన్వాడి ఉపాధ్యా యురాలు లిక్కిడి మంజుల,స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

### బి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్లబ్యూరో, ఆగస్టు -06.(జనం సాక్షి).** జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి అంకితం చేసిన ఆచార్య జయశంకర్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ గారి జయంతి పురస్కరించకుని ఆయన చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ నే తన ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డి.పి.ఆర్.ఓ., వి.శ్రీధర్, జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఎడి మైనింగ్ క్రాంతి కుమార్ కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, సిబ్బంది ,తదితరులుపాల్గొన్నారు.

## ప్రొపెసర్ జయశంకర్ జయంతి సందర్బంగా నివాళర్పించిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**మెట్ పల్లి,ఆగస్టు 06,(జనం సాక్షి)**తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహ నీయుడు ప్రొఫెసర్ జయశంకర్- ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి పురస్కరించుకొని మెట్ పల్లి లో జయశంకర్ విగ్రహానికి నివాళర్పించిన కోరుట్ల ఎమ్మె ల్యే డా.కల్వకుంట్ల సంజయ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ మలిదశ ఉద్యమ రథసారథి కేసీఆర్ అనునిత్యం అండగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేం దుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడని కొనియాడారు.రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలు గుతున్న నేటి తరుణంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి ని,సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతగానో ఉందని పేర్కొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



**ముస్తాబాద్ ఆగస్టు 6( జనం సాక్షి)** :ముస్తాబాద్ మండలం కొండా పూర్ గ్రామంలో అంగన్వాడి సెంట ర్లో అంగన్వాడి టీచర్, బోందుగుల పల్లవి ఆధ్వర్యంలో తల్లిపాలు వారో త్సవాలు నిర్వహించారు, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పై అవగా హన కల్పించారు, ఈ కార్యక్రమంలో అందులో టీచర్లు కార్యము లక్ష్మి, కాపరవేణి రేణుక, మా అమ్మలు ఆశ వర్కర్లు ,గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు

### బీడీ కార్మికులను శ్రమదోపిడి చేస్తున్న

## యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి




**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 6 (జనంసాక్షి)** బీడీ కార్మికులను దోపిడీ చేస్తున్న యాజమా న్యాలపై చర్యలు తీసుకోవాలని బీడీ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జిల్లా అధ్యక్షులు శ్రీరాములు రమేష్ కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బీడీ కార్మికులకు వస్తున్న అరకోర వేతనాల్లో అధిక భాగం యాజమాన్యాలు దోపి డీ చేస్తున్నా యి ఆరోపించారు. దోపిడి అరికట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. కార్మికుల సంతకాలు సేకరించి లేబర్ అధికారికి అందించినట్లు తెలిపారు. సమావేశంలో బీడీ వర్కర్స్ జిల్లా కోశాధికారి జిందం కమలాకర్, కార్యదర్శి సురేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



### కోట్లాది మందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు

### విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు కొలనూరి వేణుగోపాల చారి

**గంబీరావుపేట ఆగస్టు 6 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు కొలనూరి వేణుగోపాల చారి ఆధ్వ ర్యంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ శ్వాసగా ధ్యాసగా లక్ష్యంగా జీవించి కోట్లాది మంది ప్రజల్లో జయశంకర్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ ను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. స్వరాష్ట కలల జెండాను భవిష్యత్తు ఎజెండాను ఆయన ఎప్పటికీ వదిలిపెట్టలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ కర్త కర్మ క్రియగా వ్యవహరించారనీ, ఆయన సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. స్వరాష్ట్రం కోసం ప్రజలు కన్న కలలు నిజం చేసిన చేసిన మహానీయులు జయశంకర్ అనీ, తెలంగాణ ఉద్యమంలో అందరికీ మార్గదర్శకంగా వ్యవహరించారని గుర్తు చేశారు ప్రతి ఒక్కరికి ఆయన మార్గదర్శకంగా నిలిచారని వారు గుర్తు చేశారు. జయశంకర్ సార్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు కొలనూరి వేణుగోపాల చారి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం, నాయకులు ఎగదండి స్వామి, గంట అశోక్ తోపాటు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రక్షణపై నిర్లక్ష్యం వద్దు....ప్రమాదాలపై సమీక్ష

## డీఎంఎస్ ఎన్. నాగేశ్వర్ రావు



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 06 (జనంసాక్షి) :** రక్షణపై నిర్లక్ష్యం వహించకుండ విధులు నిర్వహించి ప్రమాదాలను నివారించి సింగరేణి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని డీఎం ఎస్ ఎన్. నాగేశ్వర్ రావు అన్నారు. సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్వీ సూర్యనారాయణ అధ్యక్ష తన బుధవారం ఎన్సీఓఏ క్లబ్లో ఆర్జీ-2 ఏరియా ట్రైపార్టీ సమావేశం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఇటీవల ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగలకు నివాళులర్పించి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఆనంతరం గత సంవత్సరం నిర్వహించిన ట్రైపార్టీ సమీక్ష సమావేశంలో ఏం చర్యలు తీసుకున్నారో అధికారులను, యూనియన్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. సంస్థకు ఉత్పత్తి, ఉత్పాదకతోపాటు రక్షణ సూత్రాలను అమలు, కార్మికుల ఉద్యోగ భద్రత అత్యంత ప్రాధ్యానతగలిగి ఉందన్నారు. ఉత్పత్తి లక్ష్య సాధనలో రక్షణ చర్యల అమలుపై నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. తరుచుగా జరుగుతున్న గని ప్రమాదాలపై సమీక్షించుకుని వాటికి గల కారణాలను తెలుసుకుని ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన డివిజన్ అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో డీఎంఎస్ రాజ్ కుమార్, ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డివిజన్ కార్యదర్శి జీగురు రవీందర్, రక్షణ జీఎం చింతల శ్రీనివాస్, డీడీఎంఎస్లు రాజీవ్ ఓంప్రకాష్, ప్రేమ్ కుమార్, కోమాల్ చౌదరి, ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్య, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ రీజియన్ రక్షణ జీఎం సుంకర మధుసూధన్రావు, అధికారుల సంఘం అధ్యక్షుడు నర్సింహులు, డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలకు మించిన ఆహారం లేదు

## రామగుండం సీపీడీఓ అలేఖ్య



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 06 (జనంసాక్షి) :** పిల్లలకు తల్లిపాలు అత్యంత శ్రేష్టమనీ, చంటి పిల్లలకు చనుబాలిస్తేనే తల్లికి జన్మ ధన్యమైనట్లనీ రామగుండం సీపీడీఓ అలేఖ అన్నారు. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా పట్టణములోని ఓ ప్రైవేటు పంక్షన్ హాలులో బుధవారం తల్లిపాలవారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవించిన గంలోపు బిడ్డకు ముర్రుపాలు అందించడం ఎంతో శ్రేయష్కరమన్నారు. పిల్లల్లో తలిపాలు రోగానిరోధక శక్తిని పెంచుతాయన్నారు. తల్లి పాలల్లో ఎన్నో పోషక విలువలు ఉంటాయన్నారు. పుట్టిన రోజు పిల్లకు 6 నెలల వరకు తల్లిపాలు అందించాలన్నారు. ఆనంతరం గర్భిణులకు శ్రీమంత చేసి పౌష్టికాహరాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మమత, అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ, స్వప్న, సునీత, తార తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణీ పాఠశాలలో ఉచిత వైద్య శిభిరం



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 06 (జనంసాక్షి) :** పారిశ్రామిక ప్రాంతంలో శ్రీవాణీ పాఠశా లలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు డాక్టర్ లోకేష్ బీరాకాయల హాజరై గుండెకు సంబంధించిన పరీక్షలు చేసి పలు సూచ నలు చేశారు. ఆరోగ్యవంతంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు ప్రతినిత్యం వ్యాయమం చేయాలని సూచించారు. గుండెకు సంబంధించిన ఏదేని ఇబ్బంది కలిగితే వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్, డాక్టర్ లక్ష్మణ్, హెచ్ఎం మానస, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**మల్లాపూర్ ఆగస్టు06 (జనం సాక్షి)** మండలంలోని మొగిలిపేట్ గ్రామానికి చెందిన బొల్లి అరుణ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న (2004-2005) పదవ తరగతి పూర్వ విద్యార్థులందరు అరుణ్ కుమార్ వారి కుటుంబానికి అండగా ఉండలనే ఉద్దేశ్యంతో ఆ కుటుంబాన్ని పరమార్శించి 4550 0/- రూ ఆర్థిక సహాయం అందజేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతోటి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రుడిని కోల్పోవడం అనేది చాలా బాధాకరమైన విషయమని తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# బీసీ బిల్లుకు మద్దతుగా డిల్లీ జంతర్ మంతర్ ధర్నా లో పాల్గొన్న రుద్రంగి కాంగ్రెస్ నాయకులు



**రుద్రంగి ఆగస్టు 6 (జనం సాక్షి)** బీసీల రిజర్వేషన్ సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున వేములవాడ నియోజకవర్గం నుండి హస్తినానకు చేరుకున్న విషయం తెలిసిందే, బుధవారం ఉదయం జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడమే ప్రధాన ధ్యేయంగా ధర్నా కార్యక్రమానికి బయలుదేరేముందు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచన మేరకు రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ బోజ్జ మల్లేశం, ప్రెస్ మీట్ నిర్వహించి వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రధాన ప్రతిపక్షమైన బి.ఆర్.ఎస్, కేంద్ర ప్రభుత్వం అయిన బిజెపి రెండు కూడా బీసీలను ఓటు రాజకీయంగా మాత్రమే చూస్తున్నాయని తమకు ఏ మాత్రం బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి ధర్నాకు మద్దతుగా పార్టీల కతీతంగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు తమ వంతుగా కేంద్రంపై ఒత్తిడి చేయాలని ఈసందర్భంగా వారుపిలు పునిచ్చారు .అనంతరం వారు జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్లాకార్డులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూము జల్పతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీణయ్య, బి.సి నాయకులు గండి నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పేద,బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడుతున్న పార్టీ సి.పి.ఐ

## సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 06 (జనంసాక్షి) :** దేశంలో పేద, బడుగు వర్గాల సంక్షేమం కోసం పోరాడుతున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) అని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పేర్కొన్నారు. మంగళవారం రాత్రి యైటింక్లయిన్ కాలనీలోని కత్తుల కొంరయ్య భవన్లో జరిగిన సిపిఐ కమాన్ పూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్తో కలిసి పాల్గొని మాట్లాడారు. భారత దేశంలోని మొట్టమొదటిగా ఏర్పడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. ఎర్రజెండా పుట్టిందే పేదరికం కోసమని బడుగు బలహీన వర్గాల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పోరాటాల వీరుల రక్తంతో ఏర్పడిన ఎర్రజెండా అని ఆయన అన్నారు. అదేవిధంగా దేశంలో, రాష్ట్రంలో పేదరికం ఉందని, ఎలాంటి అభివృద్ధి లేకపోయిందన్నారు. ఇప్పటివరకు కూడా పేద కుటుంబాలకు ఎలాంటి న్యాయం జరగలేదని ప్రభుత్వాలు మారుతున్న పేదరికం మారలేదని కమాన్ పూర్ మండల పరిధిలో అభివృద్ధి లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకు బ్యాంకులలో నుంచి వందలాది కోట్లు అప్పు తీసుకొని కట్టకుండా విదేశాల్లో తల దాచు కున్నారని ఆయన ఆరోపించారు, ఇలా జరిగినప్పటికీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వారికి కొమ్ముకాస్తున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి రాజకీయాలు చేస్తూ పెట్టుబడి దారుల ఆస్తులు పెంచడానికి మతం పేరుతో వాడుకుంటుందన్నారు. దేశంలో బిజెపి కొంత మంది ఆస్తులు పెంచడానికి పనిచేస్తుందని ఆయన ఆరోపించారు. దేశంలో కమ్యూనిస్టు లు ఉండొద్దు ముస్లింలు, క్రిస్టియన్లు ఉండొద్దు అనేది బిజెపి సిద్ధాంతమని, హిందూ మతం పేరుతో చెప్పి ఓట్లు దండుకునేది అధికారం ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలను ఇబ్బంది పెడుతూ ఉన్నారని , సిపిఐ పార్టీ డిసెంబర్ 26 వరకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా 26న దేశంలో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులందరూ పెద్ద ఎత్తున కలుసుకొని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగసభ విజయవంతం చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి అభివృద్ధి పనులు చేసి పేద కుటుంబాలను ఆదుకోవాలన్నారు. అదేవిధంగా ఈ నెల 19 నుంచి 22 వరకు మేడ్చల్ జిల్లాలో జరుగు సిపిఐ రాష్ట్ర నాలుగవ మహాసభ లను జయప్రదం చేయాలని కోరారు. ఆనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గా తిరిగి ఎన్నికైన తాండ్ర సదానందం మొదటిసారి వచ్చిన సందర్భంగా సిపిఐ కమాన్ పూర్ మండల సమితి ముఖ్య కార్యకర్తలు సదానందంను శాలువా కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం, నాయకులు ఎల్. ప్రకాష్, జీగురు రవిందర్, బి.శ్యాంసన్, గంధం సాంబశివరావు, బి.అన్నారావు, కొంకటి రాజయ్య, జాడి ఆంజనేయులు, పొట్ల సంపత్, బొంత రాజు, వెంకటేష్, సారా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ సర్ జయంతి వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 06 (జనంసాక్షి) :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం( బిఆర్ఎస్ పార్టీ అనుబంధం) పిట్ కమిటి ఆధ్వర్యంలో ఓసీపీ -3 ఎస్ అండ్ డి సెక్షన్లో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం పలువురు మాట్లాడుతూ.....జయశంకర్ సర్ ఆశయాలని తూచ తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ దాసరి శ్రీనివాస్, నాయకులు రత్నాకర్ రెడ్డి, బొడ్డు రమేష్, ప్రవీణ్, తోట కొమురయ్య, కందుల కుమార్,చంద్రమౌళి, ప్రభాకర్ రెడ్డి, ననువాలా రాకేష్, అశోక్, సురేష్, కృష్ణ, సుంకరి వెంకటేష్, రామకృష్ణ, కొప్పుల శ్రీను, నవాజ్, ఓదెలు, కోట శ్రీనివాస్, లింగమూర్తి, దాతు శ్రీనివాస్, సాయి చందు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ముత్తారం ఆగస్టు 06 (జనంసాక్షి):** తల్లిపాలతోనే పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఖమ్మంపల్లి అంగన్వాడి టీచర్ రమాదేవి అన్నారు. బుధవారం రోజున ముత్తారం మండలం ఖమ్మంపెల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాల వల్ల కలిగే లాభాలు అనేకంగా ఉన్నాయని ఆమె అన్నారు. పుట్టిన బిడ్డలకు వెంటనే తల్లి దగ్గర ఉండి ముర్రుపాలు తాగించడం వల్ల శిశువుకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె అన్నారు. %వా%ఆరు నెలల వరకు పుట్టిన శిశువుకు తల్లిపాలు మాత్రమే తాగించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భద్రు నాయక్,ఎంఎల్ హెచ్ పిలు బియ్యని లావణ్య,ఎంపి హెచ్ ఏ దుర్గ, శృతి,ఎం తిరుమల తోపాటు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ సేవ





**సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) :** రాష్ట్ర బిజెపి నాయకుల జిల్లా నాయకుల ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలలో మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ముందుం టున్నారన్నది జగమెరిగిన సత్యం. నాయ కునిగా కాకుండా క్రియాశీలక కార్యకర్తగా భారతీయ జనతా పార్టీ జెండా క్రింద పనిచేస్తూ, అందరికీ అందుబాటులో ఉంటున్న నాయకునిగా మిట్టపల్లికి ప్రవీణ్ కుమార్ కు,గుర్తింపు ఉంది. రిజర్వేషన్ కలిసి వస్తే సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గిరి కైవసమే లక్ష్యంగా ఇప్పటినుండే తన కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నాడు. అంతేకాకుండా జిల్లా పరిషత్ సభ్యునిగా రి జర్వేషన్ అనుకూలించి, రాష్ట్ర జిల్లా నాయకులు పోటీకి ఆదేశిస్తే జిల్లా పరిషత్ సభ్యునిగా సైతం పోటీలో ఉంటానని ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ సిద్ధంగా ఉన్నట్లు విశ్వాసనీయ సమాచార వర్గాల ద్వారా తెలుస్తోంది! ఏది ఏమైనా మిట్టపల్లి రాకతో బిజెపి బలోపేతం అవుతుందన్న వాదనలో సందేహం లేదు! వేచి చూడాలి మరీ..!

## ఘనంగా జయశంకర్ జయంతివేడుకలు



సుల్తానాబాద్,ఆగస్టు06(జనంసాక్షి) : మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్, మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత కర్తగా పేరు పొందారని బహు భాషా కోవిదుడు తెలుగు ఇంగ్లీషు హిందీ భాషలలో మంచి పట్టున్న వ్యక్తి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని ఆ జన్మ బ్రహ్మచారిగా జీవించారన్నారు. జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ రాష్ట్రం కోసం 1952 నుండి తెలంగాణ ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర పోషించారని, అని ప్రొఫెసర్ జయశంకర్ అందరికీ ఆదర్శప్రాయమైన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీము ద్దీన్ వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలు



సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జయశంకర్, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన విజయవంతం
## బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి



**సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) :** రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు పర్యటన విజయవంతం అయ్యిందని, జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రేసంజీవరెడ్డి పేర్కొన్నారు. విజయవంతానికి కృషి చేసిన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులకు మహిళలకు కర్రే సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సుల్తానాబాద్ లో మహిళలు రాష్ట్ర అధ్యక్షునికి, మంగళ హారతులతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం స్వాగతం పలకడం అభినందనీయమని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి విజయానికి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన ఎంతో దోహదపడుతుందని కర్రె సంజీవరెడ్డి అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ ఆధ్వర్య ంలో మండలంలోని బొంతకుంటపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జూపల్లి తిరుమల్ రావు సహకారంతో బుధవారం స్థానిక గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు సీమంతంలో భాగంగా చీర, గాజులు, పసుపు, కుంకుమలతో పాటు పండ్లను అందజేశారు. అనంతరం తల్లిపాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. తల్లి సౌభాగ్యాన్ని, పుట్టబోయే బిడ్డ దీర్ఘాయుష్షును కోరుతూ, కడుపులోని బిడ్డ ఆరోగ్యకరంగా ఎదగడానికి బాలింతలకు సీమంతం నిర్వహించామని తెలిపారు. అలాగే అమృతతుల్యమైన తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు కావలసిన పోషకపదార్థాలు పుష్కలంగా ఉంటాయని, పుట్టిన గంటలోపు శిశువుకు తల్లి పాలు పట్టించడం వలన దీర్ఘకాల వ్యాధి నిరోధక శక్తిగా ఏర్పడి, మంచి టీకాలుగా పనిచేస్తుందని, అలాగే తల్లికి రొమ్ము క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటును నివారించి శరీర బరువును సమతుల్యంగా ఉంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, 320జి



జి.ఈ.టి. కో-ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, ధీకొండ భూమేష్, కోడూరి వెంకటేశం, కన్న రమేష్ గౌడ్, అంగన్వాడి సూపర్ వైజర్ స్వరూప రాణి, టీచర్ జూపల్లి శోభ, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశా కార్యకర్త కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి, కారోబార్ రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ లతోపాటు బాలింతలు పాల్గొన్నారు.

# జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి భావితరాలకు నాంది

### •ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) :** మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి నేటి తరాలకు నాంది అని,బి ఆర్ఎస్ నాయకులు గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, సీనియర్ బి ఆర్ఎస్ నేత విద్యార్థి జేఏసీ నాయకులు సూర్య శ్యామ్, రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, మాజీ ఎంపీపీ పాల రామారావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గణపతి అన్నారు. బుధవారం స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా, జయశంకర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు బోయిని రాజ మల్లయ్య, గుర్రాల శ్రీనివాస్, అనుమాల బాబురావు, సాజిద్, కర్రె కుమార్, గాజుల అరుణ్, ఉల్లంగుల శ్రీనివాస్, గందె మల్లికార్జున్, కొయ్యడ అరుణ్, ఆరెపల్లి సరేష్, బైరగోని ప్రభాకర్ గౌడ్, మియాపురం శ్రీనివాస్, న్యాతరి ఖాలీ చరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని పద్మశాలీలకు ఘన సన్మానం

**సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) :** చేనేత వృత్తిలో రాణిస్తున్న పద్మశాలీలను సన్మానించడం గర్వకారణమని పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అడ్ హాక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య అన్నారు. బుధవారం మండలంలోని కనుకుల, తొగర్రాయి, కనగర్తి గ్రామలకు చెందిన 70 మంది చేనేత కార్మికులను శ్రీ వెంకటేశ్వర చేనేత పారిశ్రామిక సహకార సంఘం కనుకుల లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెక్కాడితే డొక్కాడే చేనేత కార్మికులు దుర్బర జీవితం గడుపుతున్నారని ప్రభుత్వం వారిని ఆదుకొని వారి కి అన్ని రకాల అండగా ఉండాలని సబ్సిడీపై యంత్రాల తోపాటు పనిముట్లు అందించాలని అలాగే సైకిలా పై తిరుగుతూ బట్టలు విక్రయిస్తున్న పద్మశాలి కులస్తులకు సబ్సిడీపై మోపెడ్లు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో పద్మశాలిల కు రైతన్నల వలే ప్రాధాన్యత ఇచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. నేత కార్మికులను అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్,



పెద్దపల్లి టౌన్ అధ్యక్షులు బత్తుల రమేష్, జాతీయ చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కోమటిపల్లి సదానందం, తెలంగాణ పద్మశాలి సేవా సంఘం ప్రచార కార్యదర్శి పేగడ చందు, ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు పర్ష రమేష్, సహకార సంఘం కార్యదర్శి సిరిపురం అంజయ్య, ఆడెపు చంద్రమౌళి, దిడ్డి తిరుమల్ దాస్, లతోపాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## జయశంకర్ కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నేత గొట్టం మహేష్



**సుల్తానాబాద్,ఆగస్టు 06(జనంసాక్షి) :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని సీనియర్ బి ఆర్ఎస్ నేత గొట్టం మహేష్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించి, కెసిఆర్ కు వెన్నంటి ఉన్న గొప్ప మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ చిరకాల వాంఛ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సిద్ధించిందని తెలిపారు. జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలారం నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాగారంలో 20 ట్రాక్టర్ల ఇసుక డంపు స్వాధీనం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని నాగారంలో గ్రామ సమీపంలో 20 ట్రాక్టర్ల ఇసుక డంపు స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి ఎస్ఐ డేగ రమేష్ తెలిపారు. గోదావరి నది నుంచి నేషనల్ హైవే రోడ్డు సమీపంలో ఇసుక డప్పు ఉన్నట్లు సమాచారం రావడంతో మంగళవారం ఎస్సై రమేష్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ హైవే సమీపంలో 20 ట్రాక్టర్లు ఇసుక డంపు ఉండడంతో డంపును స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**సైదాపూర్ ఆగస్టు 6 (జనం సాక్షి)** సైదాపూర్ మండలంలోని సోమరం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గీతా కార్మికుడు దాసారపు సదానందం ఇటీవల వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కాలుజారి పై నుండి కింద పడి చికిత్స పొందుతూ ఈనెల 15న వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందాడు గౌడ సంఘం సభ్యులు మిత్రులు మృతుడి కుటుంబానికి ఇరవై వెయ్యిల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వీరవని సమ్మయ్య పెరుమాండ్ల రాజబాబు వీరగోని మహేందర్ దొనికెన వేణుగోపాల్వీరగోని సదానందం, ,వీరగోని కుమారస్వామి,వీరగోని శ్రీనివాస్,వీరగోని సమ్మయ్య,వీరగోని మొగిలి,వీరగోని శంకర్, పెరుమాండ్ల దామోదర్, వీరగోని రాజు ,పెరుమాండ్ల ప్రభాకర్, పంతంగి రమేష్,పంతంగి రాకేష్,దాసారపు తిరుపతి ,గుర్రం ఎల్లయ్య,గూడెం శ్రీనివాస్,గుర్రం శంకర్,వీరగోని రమేష్,పైడిమల్ల కుమారస్వామి,పెరుమాండ్ల భాగ్యలక్ష్మి,వీరగోని స్వరూప సన్నాఫ్ లస్మయ్య,గుర్రం లక్ష్మీపతి,దొనికెనా రాజు,గుంటి అయిలయ్య, పెరుమాండ్ల తిరుపతి,మేడిపల్లి శ్రీనివాస్,ధోనికెన బిక్షపతి,పడాల తిరుపతి సన్నాఫ్ బాలయ్య,గడ్డం రాజయ్య సన్నా మల్లయ్య,కాశపాక వెంకటేష్,వీరగొని శ్రీనివాస్,రాజయ్య,పంతంగి రవీందర్,దొనికేన వెంకటేష్,చెరుకు అంజయ్య,కాశపాక అంజి పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**ముత్తారం ఆగస్టు 06(జనంసాక్షి)** కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం రోజున ముత్తారం మండలం ఎంపీడీఓ, ప్రభుత్వ కళాశాల,ఐకేపి కార్యాలయలతోపాటు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రొఫె సర్ జయశంకర్ జీవిత ప్రయాణంలో విద్యార్థి దశ నుండే ఉద్యమ సబవులు కలిగిన వ్యక్తి అని అయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కై ఆయన చేసిన సేవలను వివరించారు.నీతి నిజాయితీ నిరాడంబరత నిబద్ధత సమయపాలన కార్యశూరత వంటి మంచి లక్షణాలు కలిగి ఉన్న వ్యక్తి అతనిని స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్,కోటేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, మహేష్,సదానందం,మధుకర్,జి ఎల్ ఎన్‌రావు,రాజేశం ,బన్సీలాల్,( శీనివాస్, జయ, చంద్రమౌళి, పూర్ణచందర్, లింగమూర్తి, జెరూష,రుక్మ,శివాదాస్,ఎం వి కే రెడ్డి,సంపత్, అశోక్, రాజ్యలక్ష్మి, తిరుపతి, రాధిక, కవిత, మల్లేష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై బీజేపీ క్లారిటీ ఉంది

- రిజర్వేషన్ పేరుతో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కె.రామచంద్రరావు



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానికంగా పర్యటించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కె. రామచంద్ర రావు బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు బల్మూరి అమరేందర్ రావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిల్లీలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పార్టీ ఎంపీ లు, ఎమ్మెల్యే లు బీసీ రిజర్వేషన్ల పేరిట డ్రామాలు ఆడుతోందని, ఆ డ్రామాకు డైరెక్టర్ రాహుల్ గాంధీ, మిగతా వారంతా యాక్టర్లు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టినప్పుడు 10 శాతం ముస్లిం బిల్లును పెట్టలేదని అందుకే బీజేపీ లోని 8 మంది ఎమ్మెల్యేలు సపోర్ట్ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇదంతా హైదరాబాద్ పట్టణంలో %వీ×వీ% పార్టీకి 35 సీట్లను కేటాయించడం కోసమే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అంటూ బీసీ లకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. 10 శాతం ముస్లిం లకు కేటాయిస్తే బీసీ లకు వచ్చేది 32 శాతమేనని అందుకే బీజేపీ కేంద్రంలో ఈ బిల్లును వ్యతిరేకించడం జరుగుతుందని, 10 శాతం ముస్లిం ల రిజర్వేషన్ తీసివేస్తే అప్పుడు బీజేపీ సపోర్ట్ చేస్తుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎంపీ వెంకటేష్ నేత, జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, బీజేపీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి, రాష్ట్ర నాయకులు ఎస్.కుమార్, బల్మూరి అమరేందర్ రావు,వనిత, సోమారపు లావణ్య, రావుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**మల్లపూర్ ఆగస్టు06 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద బుధవారం అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జ యం తి వేడుకలను నిర్వహించారు. సందర్భంగా విగ్రహానికి పూ లమాలలు వేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పూంద్ర శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, ముద్దం శరత్, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు, బిజెపి జిల్లా నాయకురాలు ఎర్ర లక్ష్మి, వి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ సిరిపురం రవీందర్ , టిఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ లక్ష్మణ్, దేవాలయ కమిటీ చైర్మన్ సంఘ గంగరాజం,వైస్ చైర్మన్ ఇల్లందుల తుకారాం, అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్తు జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్, మండల అధ్యక్షులు మానాల నాగయ్య, ఉపాధ్యక్షులు మదనపల్లి శ్రీనివాస్, ముఖ్య సలహాదారు రాజేందర్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, విశ్వకర్మ సోదరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్ పోలీస్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి ఏసీపీ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బుధవారం రామగుండము పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను అర్పించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ అడ్మిన్ మల్లారెడ్డి ఏసీపీ మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ , ఇన్స్పెక్టర్ లు చంద్ర శేఖర్ గౌడ్, భీమేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, దామోదర్, మల్లేషం,వామన్ మూర్తి సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సంధ్య, సీసీ హరీష్ సిపిఓ సిబ్బంది , వింగ్స్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు రిజర్వేషన్‌లు ఇవ్వాల్సిందే కూన గోవర్ధన్



**మెట్ పల్లి, ఆగస్టు 06( జనం సాక్షి )**బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పునరుద్ఘాటించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో చేపట్టిన పోరు బాట మహాధర్నాలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పాల్గొనడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేసిన సందర్భంగా బడుగు బలహీన వర్గాల ప్రజల స్థితిగతులను స్వయంగా ఆయన గమనించారని, వారికి విద్య , ఉద్యోగ, ఉపాధి అవకాశాలే కాకుండా చట్టసభల్లో సైతం రిజర్వేషన్లు అవసరమని ఆయన భావించారని అందుకే కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మెనిఫెస్టో లో బిసిలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని హామి ఇచ్చామని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బిసిలకు రిజర్వేషన్ అమలు చేసి వారికి రాజ్యాధికారం ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల గణన చేయించి, నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి, వారితో చర్చించి, అసెంబ్లీ లో బిసి రిజర్వేషన్ బిల్లు పెట్టి, బిసిలకు రిజర్వేషన్ ఆవశ్యకత పైన చర్చించి అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపించామని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిసిల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, వారికి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలన్న వారు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించాలన్నా రిజర్వేషన్లు అవసరమని ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో , మంత్రులు, ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు,ఎంపిలు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ జయంతి

**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కార్యాలయంలో ఎంపీడీఓ లలిత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వంశీ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీ లత, టైపిస్ట్ సుజాత ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ శ్రీనివాస్, సుమన్ , సిబ్బంది తేజ, ఖాజా అలీ, రమేష్, సంతోష్ పవన్ పాల్గొన్నారు.



# ఉన్నతాధికారుల ఒత్తిడితోనే అధికారులకు గుండెపోటు మరణాలు

### తహసీల్దార్ తూం రవీందర్ పటేల్



**రామగుండం, జనంసాక్షి** :ఉన్నతాధికారుల ఒత్తిడి. పని భారంతోనే జిల్లాలో అధికారుల గుండెపోటు మరణాలకు కారణం అవుతున్నాయని అంతర్గాం తహసీల్దార్. గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూం రవీందర్ పటేల్ అన్నారు. పాలకుర్తి మండల తహసీల్దార్ గాపని చేసి.నెన్నెల తహసీల్దార్ గా బదిలీపై వెళ్లిన తహసీల్దార్ జ్యోతి రెండు రోజుల క్రితం గుండె పోటుతో మరణించిందని. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆమెకు రెవిన్యూ సిబ్బంది ఘన నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మంచరియాల నుండి. పాలకుర్తి మండల తహసీల్దార్ గా బదిలీపై వచ్చిందని. ఇక్కడ కూడా పై అదికారుల నుండి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొన్నట్లు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగ తనకు ఆమె విన్నవించుకున్నదని. జిల్లాలో ఇప్పటికి ఇద్దరు అధికారులు గుండెపోటుకు గురై అకాల మరణం పొందటం చాలా బాధాకరన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**మల్లాపూర్ ఆగస్టు06 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమంతాలు,అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శశి కుమార్ రెడ్డి వైద్యురాలు వాహిని మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రిపాలు ఎంతో ఆరోగ్యకరమని అన్నారు. ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకుగంటలోపు తల్లి ముర్రు పాలు తాగించాలనిసూచించారు. ఈ పాలు శిశువుకు దివ్యౌష ధం గాపని చేస్తాయని చెప్పా రు. ఈ పాలతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగు తుందని, బిడ్డ పుట్టిన తర్వాతఆరు నెలల పాటుతల్లిపాలు మాత్రమే అందించాలనితెలిపారు. ఆరునెలల తర్వాత అనుబంఆహారంతోపాటు తల్లిపాలు కూడా అందించాలని కోరారు. ఇలా బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికిరొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదని అన్నారు.పౌష్టికాహారం వలన పుట్టబోయే పిల్లలకు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. ఈ సందర్భంగా పోషకాహార ప్రదర్శనను నిర్వహించి ప్రాధాన్యత వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్ హెల్త్ సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గర్భవతులు పాల్గొన్నారు.

# జయశంకర్ కలను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీ



### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ అన్వర్

**మంథని, (జనంసాక్షి ) :** ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిరకాల కోరిక అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను కాంగ్రెస్ పార్టీ సాకారం చేసిందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ అన్వర్ లు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా జయశంకర్ చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లే రామ్మూర్తి, మల్యాల తిరుపతి, దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్, పిల్లి శేఖర్, బొల్లపల్లి శంకర్ గౌడ్, కిషన్ రెడ్డి, అనవేన లక్ష్మీరాజం, బొంపల్లి రాజయ్య, కుక్క రవి, గడ్డం బాపు, ఎరుకల బాబురావు, తీగల సమ్మయ్య,ఎండి చాంద్ పాషా, బోనాల సత్యం, రామస్వామి, గెల్లి లింగయ్య, చాట్ల గట్టయ్య, మల్యాల మహేష్, రఫిక్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంథని ఏఎంసీ చైర్మన్



**మంథని, (జనంసాక్షి) :** ఇటీవల నూతనంగా పెద్దపల్లి జిల్లా మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కుడుదుల వెంకన్న బుధవారం గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట ఖానాపూర్ మాజీ సర్పంచ్ దోరగొండ్ల శ్రీనివాస్ యాదవ్, ఖన్సాయిపేట్ మాజీ ఉపసర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్య పరిష్కారం కొరకు రోడ్డుపై బఠాయించిన రైతులు



**గంభీరావుపేట ఆగస్టు 6 (జనం సాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని కొత్త పెల్లి గ్రామంలో విద్యుత్ కోతలు విధించవద్దని, కామారెడ్డి దుబ్బాక ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించారు, విద్యుత్ కోతల వల్ల వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని, వోల్టేజ్ సమస్య వల్ల మోటార్ కాలిపోతున్నాయ నీ రైతులు ధర్నా చేపట్టారు, దాదాపు 8 10 సార్లు కరెంటు పోతుందని దీనివల్ల రైతులు వేసుకున్న పొలాలు ఎండిపోతున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా నాణ్యమైన విద్యుత్తు అందించి, 18 గంటల కరెంటు సక్రమంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు, గంభీరావుపేట ఏ ఈ వచ్చి రైతులకు సమాధానం చెప్పడంతో ధర్నా విరమించారు, ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పి ఎస్ సి సి చైర్మన్ భూపతి రాజుపేట మాజీ సర్పంచ్ అల్లే సత్యం కొత్తపల్లి మాజీ సర్పంచ్ నాగరాజుగౌడ్ శీర్గధ మాజీ ఉప సర్పంచ్ మహేష్ జిల్లా మాజీ కోఆప్షన్ గౌస్ ఉద్దీన్ అల్లే సత్యం సుధాకర్ రావు రమేష్ నరేష్ లింగం సుదర్శన్ బందల కిషన్ రాజు ఎల్లారెడ్డి మరియు నాలుగు గ్రామాల నాయకులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొనడం జరిగింది

# సైబ్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ కే. రాహుల్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 06, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలం లోని శ్రీ చైతన్య పాఠ శాలలో సైబర్ నేరాలపై బుధవారం ఎస్ఐ కె. రాహుల్‌రెడ్డి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాహుల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏపీకే ఫైల్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ మోసగాల నుండి విద్యార్థులు ఎలా సురక్షితంగా ఉండాలో వివరించారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లను సరిగ్గా నిర్వహించడం, సురక్షితంగా ఉపయోగించడం మొదలైన వాటి గురించి తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తమ కుటుంబ సభ్యులకు కూడా సైబర్ నేరాలపై విద్యా ర్థులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై అధికారుల సమీక్ష సమావేశం

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 06, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ఇందిరమ్మ ఇండ్ల జిల్లా నోడల్ అధికారి, డిఆర్డ్‌వో శషీదర్, హౌసింగ్ పిడి రవి శంకర్‌లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల మండల పరిషత్ అధివృద్ధి అధికారులు, హౌసింగ్ ఏఈలతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై వివరణ తీసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల అధికారి శషీదర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలని, పనులు వేగవంతం అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి సత్తయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఖనిలో ప్రొఫెసర్ జయశంకర్.. జాగృతి ఆవిర్భావ దినోత్సవం



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి జాగృతి వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ జాగృతి ఆవిర్భావ దినోత్సవం, ప్రొఫెషనల్ జయశంకర్ సార్ జయంతి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పెంట రాజేష్, జిల్లా నాయకులు బాకీ నాగరాజు మొదటిగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం జాగృతి జెండా ఎగిరివేసి ముఖ్య అతిథులు మాట్లాడుతూ వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలంగాణ ఉద్యమంలో మన సంస్కృతి మన సాంప్రదాయాన్ని మేలు కోల్పోయిన ఘనత కవితక్క తెలియజేశారు అలాగే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు రైతులకు ఆర్థిక సాయం అట్లాగే స్కిల్ డెవలప్మెంట్ పేరుగా నిరుద్యోగులకు కార్యక్రమాలు అనేక పోరాటాలు ఇప్పుడు చేపడుతున్న బీసీ ఉద్యమాలు ఇవన్నీ కూడా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేసినమని దీనికి కారణం ఆ రోజు తెలంగాణ జాగృతికి పురుడు పోసిన ప్రొఫెసర్ జయశంకర్ ని తెలియజేయడం జరిగింది వారి ఆశయాల మేరకు ఆలోచన విధానంలో తెలంగాణ జాగృతి కవితక్క ఆధ్వర్యంలో పనిచేస్తుందని వారు అన్నారు ఈ సందర్భంగా అందరికీ స్వీట్ పంపని కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి , రామానుజన్ శ్రీనివాస్, ప్రశాంత్, సదానందం, శృతిహాసన్, సాయి నందన్, చంద్రమౌళి, రహీం, రాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆనందం, మొండి, ఎస్ రాజయ్య ఎస్ నరసయ్య, హరి, సుమన్, శ్రీనివాస్, భూషణ్, శేఖర్, , ప్రసాద్, గట్టయ్య, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# జంతర్ మంతర్ ధర్నాలో సిరిసిల్ల నియోజకవర్గం నాయకులు



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 06, (జనంసాక్షి) : రాజన్నసిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ బిసిల పక్షాన పోరాటం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డిలు ఈ పోరాటంలో పాల్గొంటున్నందుకు ధన్యవాదాలు తెలపుతున్నామన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కావాలని ఉద్యమం ప్రారంభమైందని తెలంగాణలో జరిగే స్థానిక ఎన్నికలలో తెలంగాణ బిసి బిడ్డలు ఈ విజయం సాధించడం ఖాయం అన్నారు. ఈ ధర్నాలో పాల్గొన్న వారిలో జిల్లా ఉపాధ్యక్షులు, షేక్ గౌస్, వీర్నపల్లి మండలం అధ్యక్షుడు భూతా శ్రీనివాస్, ఓరగంటి నర్సయ్య, బాలకృష్ణ, శేఖర్, జీవరామకృష్ణ, గోనే ఎల్లప్ప పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల ముందస్తు అరెస్టు సరికాదు

### తీవ్రంగా ఖండించిన సిఐటియు



**కోనరావుపేట(జనంసాక్షి):** శాంతియుతంగా నిరసన, ధర్నా చేసుకునే హక్కు లేకుండా ప్రభుత్వాల అణిచివేత ధోరణి సరికాదని సిఐటియు నాయకులు ఖండించారు.రాష్ట్ర సీఐటీయూ పిలుపులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మధ్యాహ్న భోజన కార్మికులను చలో హైదరాబాద్ భాగంగా విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమానికి వెళుతున్న క్రమంలో వారిని ముందస్తు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ కార్మికుల ధర్నా హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేముందు మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేలు ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు గడుస్తున్నా పట్టించుకోవట్లేదన్నారు. కార్మికుల పెండింగ్ బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, గౌరవేతనం, నెలల తరబడి రాకపోవడం వల్ల వారు ఆర్థికంగా నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా సీఐటీయూ అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి, మధ్యాహ్న భోజన కార్మికులను వెంటనే విడుదల చేయాలి, తక్షణమే ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పూర్తిగా నెరవేర్చాలని మధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు.

# టీబీజీకేఎస్ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

### టీబిజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ప్రాంతానికే జరుగుతున్న అన్యాయాలపై నీళ్ళు నిధులు నియామకాలపై తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను తెలంగాణ ప్రజలను చైతన్య పరచడంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రికి రాజకీయ గురువుగా వెన్నంటే ఉంటూ తెలంగాణ ఉద్యమం నడపడంలో ప్రత్యేక పాత్ర పోషించారని,కాకతీయ యూనివర్సిటీగా ఉస్మానియా ప్రొఫెసర్ గా పనిచేసి అనేకమంది ఉద్యమ కాలం తయారు చేసి తెలంగాణ ఏర్పాటు సాధన కీలకభూమిక పోషించారన్నారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏర్పాటులో కూడా గోదావరిఖని చౌరస్తాలో సింగరేణి కార్మికుల హక్కుల కోసం.. ప్రత్యేకంగా కార్మిక సంఘం ఉండాలని తన ఆలోచన మేరకే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏర్పాటయిందన్నారు.వీరిని స్మరించుకుంటూ జయశంకర్ ఆశయ సాధన కోసం పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గోదావరిఖని చౌరస్తాలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాస రామ్మూర్తి జావిద్ పాషా ,చెల్పూరి సతీష్, మొదుంపల్లి రాజేశం, చిలకలపల్లి శ్రీనివాస్, కోంద్ర అంజయ్య, మీసరాజు, జనగామ మల్లేష్, పర్లపల్లి అభిషేక్, అప్సర్ పాష, దిడ్డి లక్ష్మణ్, పుప్పాల రవీందర్, వెంకట్ రెడ్డి, మహేందర్, రెడ్డి భాస్కర్, మహేష్, కరాటే రాములు, నూతి రాజకుమార్, యశ్వంత్, నగేష్, కె రాంరెడ్డి, మురళి, మొగిలి అధిక సంఖ్యలో టీబిజికెఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య శాఖ పేరుతో ఏరా. ! పోలీసులకు చిక్కిన నేరగాళ్లు



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 6.(జనంసాక్షి)** ఆరోగ్య శాఖ పేరు చెప్పి డబ్బులు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్లను పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. బుధవారం డి.ఎస్.పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం..... ఆరోగ్యశ్రీ ద్వారా డబ్బులు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న వాళ్లను చాకచక్యంగా వ్యవహరించి పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. హాస్పిటల్ ఖర్చులకు సంబంధించి డబ్బులు రిఫండ్ చేపిస్తామంటూ మోసాలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్లోని కడప జిల్లాకు చెందిన ముల్లంటి సలీం మాలిక్ (38) ను హైదరాబాదులో అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో 79 ఫిర్యాదులకు సంబంధించి 60 లక్షల వరకు సలీం మోసాలకు పాల్పడ్డట్లు తెలిపారు. సలీం మాటలు నమ్మి ముస్తాబాద్ మండలానికి చెందిన రాజి రెడ్డి 40 వేలు, నష్టపోయారని వారి ఫిర్యాదు మేరకు ముస్తాబాద్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేశారని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సలీం మాలిక్ ను రిమాండ్ కు తరలించారు. చాకచక్యంగా వ్యవహరించి సలీం పట్టుకున్న పోలీసులను అభినందించారు.

# అంగరంగ వైభవంగా ఆదివరాహస్వామి కళ్యాణ మహోత్సవం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఆదివరాహస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం భూదేవి, శ్రీదేవిలతో ఆదివరాహ స్వామి వారికి ఆలయ అర్చకులు, వేద పండితుడు శ్రీ రామానుజ చార్యులు, ఇతర వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు, తాసిల్దార్ వాసంతి, ఎంపీడీవో లలిత, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్, మాజీ జెడ్పిటిసి ఎల్లే శశిరేఖ రామ్మూర్తి, ఏఎంసీ డైరెక్టర్లు దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్ లు జయంతి ఉత్సవాల్లో పాల్గొనగా.. వారిని ఆలయ ఈవో కాంతారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో రామగిరి ఎస్సై కమాన్ పూర్ ఎస్సై పోలీస్ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టారు. ఈ జయంతి వేడుకల్లో జూలపల్లి మాజీ ఎంపీటీసీ ముత్యాల దామోదర్ కుటుంబ సమేతంగా పాల్గొనగా.. కాంగ్రెస్ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యార్థి



**రామడుగు(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్లో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి అథ్లెటిక్స్, అండర్ -12 లాంగ్ జంప్ విభాగంలో ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థి రిషివర్ధన్ మంచి ప్రతిభను కనబరిచి మొదటి స్థానంలో నిలిచి గురువారం జనగామ జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అభినందించాడు.

# విష జ్వరంతో పదవ తరగతి విద్యార్థి దుర్మరణం



**గోదావరిఖని, జనంసాక్షి :**అసలే వర్షాకాలం ఆపై పారిశుద్ధ్య సమస్య అంతకంతకు పెరగడంతో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ నిర్లక్ష్యం చేస్తున్నారని రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత- రాజు ఆరోపించారు. ఇదే క్రమంలో కెసిఆర్ కాలనీకి చెందిన చింతల రాజు (17) అనే పదవ తరగతి విద్యార్థి గత మూడు రోజుల నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతూ అనారోగ్యానికి గురై మరణించాడని సుమలత పేర్కొంది. అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ్యం విషయంలో పలుమార్లు జిల్లా అదనపు కలెక్టర్%ఌ% ఇంచార్జీ కమిషనర్ అరుణ శ్రీ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వానికి చెందిన నాయకులకే అధికారులు వత్తాసు పలుకుతున్నారని పేర్కొన్నారు. సమస్య జటిలంగా ఉన్నదనే విషయంలో ఇటీవల ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరించినప్పటికీ అధికారుల్లో కనీస చలనం లేకుండా పోతుందని పేర్కొన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న పదవ తరగతి విద్యార్థి రాజు మరణించడంతో కెసిఆర్ కాలనీవాసులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. పాలక ప్రభుత్వానికి చెందిన నాయకులకే పనులు చేసినప్పటికీ ప్రజల ప్రాణాలు పోయేంతవరకు చూసుకుంటూ ఉండడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.ప్రజా ధనంతో పనులు చేయవలసిన అధికారులే నిర్లక్ష్యం చేస్తే ఆ పాపం ఊరికే పోదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికారులకు కనీస ఇంకిత జ్ఞానం ఉండాలని... జనాలు దుమ్మెత్తి పోస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

# పౌల్ట్రీ ఫాంను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయశాఖ అధికారి



**ఎడపల్లి, ఆగస్టు 6 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం పోచారం గ్రామంలోని పౌల్ట్రీ ఫాంను బుధవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మేకల గోవింద్ తనిఖీ చేశారు. పోచారం గ్రామంలోని మహమ్మద్ నయీం పౌల్ట్రీ ఫాంను తనిఖీ చేసి ప్రభుత్వం సబ్సిడీపై అందించే యూరియాను పౌల్ట్రీ ఫారంలో నిలువ చేశారా అని తనిఖీ చేయడం జరిగింది. ఆయన వెంట ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్దిరామేశ్వర్ ఉన్నారు.

# పెద్దెల్లి జన్మదిన సందర్భంగా..స్టీల్ గ్లాసుల పంపిణీ



గోదావరిఖని, జనంసాక్షి :టిపిసిసి సెక్రటరీ అండ్ న్యాయవాది, పెద్దెల్లి ప్రకాష్ జన్మదినం సందర్భంగా 11వ డివిజన్ లోని విటల్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు రాగి జావా త్రాగడానికి స్టీల్ గ్లాస్ లను పంపిణీ చేసినారు, ఈ సందర్భంగా జ్యోతి గాంధీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దయానంద్ గాంధీ మాట్లాడుతూ చిన్నప్పటినుండి విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ విద్యారంగ సమస్యలకు కృషి చేస్తూ ఈరోజు ప్రముఖ న్యాయవాదిగా కార్పొరేటర్ గా, కూడా ప్రజలకు సేవలు అందిస్తున్నారు, ఇంకా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, ఆకాంక్షించారు, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు క్లాసులు పంపిణీ చేయడం చాలా గొప్ప కార్యక్రమం అని అభినందించారు, ఈ కార్యక్రమంలో, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దెల్లి తేజస్విని, స్కూల్ హెడ్మాస్టర్ సమ్మయ్య, ఉపాధ్యాయులతో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జీదుల సారంగపాణి, మద్దెల రాజేష్, యాసల శేఖర్, గుమ్మాల శ్రీకాంత్, వలెపు కుమార్, పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడ్డ ఆర్టియే అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబి అధికారులు

**జగిత్యాల, ఆగస్టు 6( జనం సాక్షి )**అవినీతికి పాల్పడుతున్న ఆర్టీఏ అధికారి ఏసిబి అధికారులకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు.ఈ ఘటన జగిత్యాల జిల్లాలో ని తాటిపెల్లి ఆర్టీఏ కార్యాలయంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే శశిధర్ అనే వ్యక్తి జేసిబి విడిపించాడానికి అధికారి బద్రు నాయక్ ఆయన డ్రైవర్ ద్వారా 22000 లంచం డిమాండ్ చేశాడని పేర్కొన్నారు.ఈ విషయం వెంటనే ఏసిబి అధికారులకి సమాచారం ఇవ్వడంతో ఏసిబి అధికారులు కార్యాలయంలో ఆర్టీయె అధికారి బద్రు నాయక్,ఆయన డ్రైవర్ ని రెడ్ హ్యాండెడ్ పట్టుకుని కేసు నమోదు చేశారు.బద్రు నాయక్ ఈ నెల 31వ తేదీ రోజున పదవికి విరమణ చేసేవారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జంతర్ మంతర్ వద్ద ధర్నా

## ధర్నా లో పాల్గొని మద్దతు ప్రకటించిన మండల నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు

**గంభీరావుపేట ఆగస్టు 6 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసి రిజర్వేషన్ కొరకు ఢిల్లీలో ధర్నా చేపట్టారు, ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం లో బీసీ లకు విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికల లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లు ను కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేయాలని రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బుధ వారం రోజున ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ భారీ ధర్నా నిర్వహించింది,ఈ ధర్నా లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు పాల్గొని మద్దతు ప్రకటించారు,ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీ ల రిజర్వేషన్ల పెంపు అంశం ఒక ఉద్యమం గా మారిందన్నారు, 42 శాతం రిజర్వేషన్ల ఉద్యమం గల్లీ నుండి ఢిల్లీ వరకు వ్యాపించిందని సాధించుకొని తీరుతామని పర్శ హన్మాండ్లు అన్నారు,బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు కు బీజేపీ మద్దతు ఇవ్వకపోతే ఆ పార్టీకి ,ఆ పార్టీ బీసీ నాయకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని పర్శ హన్మాండ్లు హెచ్చరించారు,ఈ ధర్నా లో పాల్గొనేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా మరియు మండలం నుండి భారీగా నాయకులు తరలి వెళ్లారు.





## తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్..

### రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..

**గోదావరిఖని, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ..ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని టీబీజీకేస్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిర్వహించారు. జయశంకర్ కు ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు.కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును నీరుగారుస్తూ కన్నెపల్లి పంపు హౌజ్ నుండి నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా నీటిని ఎత్తిపోయకుండా రైతుల పొలాలను ఎండబెడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నారాయణదాసు మారుతి,బోడ్డు రవీందర్ కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, జనగామ కవిత సరోజినీ పర్లపల్లి రవి, జెవి రాజు, చల్లా రవీందర్ రెడ్డి, కనకలక్ష్మి, సుజాత, కిరణ్ జీ, నీరటి శ్రీనివాస్, వెంకటేష్,పిల్లి రమేష్,రామరాజు, హరికృష్ణ, నట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, చింటూ గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# టి.ఎన్.జి.ఓ.ల రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి) :** హైదరాబాద్ లోని నాంపల్లి టి.ఎన్.జి.ఓ.ల భవన్‌లో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టి.ఎన్.జి.ఓ.ల రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు ఆహ్లాదంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ… నా జన్మదిన సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, వారి కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఉద్యోగుల సమస్యలపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ.. ప్రస్తుతం ఉద్యోగులు తీవ్ర నిరాశ, నిస్సహాయతలో ఉన్నారని నెలకు రూ.700 కోట్లు బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం తెలిపినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌పై మాటలేదు. డిఏలు, పిఆర్సీలపై స్పందన లేదు. ప్రభుత్వం నిమ్మకు నీరు చల్లినట్టుగా వ్యవహరిస్తోందని ఆగస్టు 15 నాటికి పెండింగ్ బిల్లులు, హెల్త్ స్కీమ్‌పై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే, జేఏసీ తరపున ఉద్యమ కార్యాచరణ చేపడతామన్నారు. ఇక జీపిఎఫ్ లోన్లు, పదవీవిరమణ లాభాలు రాక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బిడ్డల పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు కూడా భరించలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ఉద్యోగుల శ్రమ ఫలితంగా వచ్చిన డబ్బులను వేరే అవసరాలకు వినియోగించడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ తరపున జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కార్యవర్గం తరపున ఘనంగా సన్మానం నిర్వహించారు. కరీంనగర్ గురుద్వారా అధ్యక్షుడు, టి.ఎన్.జి.ఓ.ల. పెద్దపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి సర్దార్ హర్మేందర్ సింగ్ సంప్రదాయంగా మెమెంటో బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ.ల. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు, టి ఎన్జీవోల నాయకులు ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మేందర్ సింగ్, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, గంగారపు రమేష్, రాజేష్ భరద్వాజ్, సుమంత్ రావు, 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ డ్రగ్స్ పై అవగాహన సదస్సు..

**గంభీరావుపేట ఆగస్టు 6 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల గంభీరావుపేటలో పోలీస్ వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ , డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి, సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు. మంచి ప్రణాళికతో చదివితే మంచి ఉద్యోగాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైరామకాంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన మండల వైద్యాధికారి



**సదాశివ నగర్ ఆగస్టు 6 (జనం సాక్షి)** సదాశివనగర్ మండలం ధర్మారావుపేటలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని బుధవారం మండల వైద్యాధికారి డా. ఆస్మా సందర్శించారు. గ్రామంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటింటికీ జ్వర సర్వే, డ్రైడే నిర్వహణ చేపట్టాలన్నారు.

# ఆకునూరి మురళి "ని ఎస్సీ గురుకులాల సెక్రటరీగా నియమించాలి

### గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 06 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఎస్సీ గురుకులాల సెక్రటరీగా ఉన్న అలుగు వర్షిని కేంద్ర సర్వీసులోకి కేంద్రం తీసుకున్నట్టు ఆర్డర్స్ రావడంతో, ఒకవేళ ఆమె వెళ్తే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ గురుకుల సెక్రటరీగా ఆకునూరు మురళి ని నియమిస్తే ఎస్సి గురుకులాల వ్యవస్థ ఎంతో బలోపేతం అవుతూ, ఎస్సీ విద్యార్థులకు మంచి విద్యాబోధన జరిగేలా ఆయన కృషి చేస్తారని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ కోరారు. ఆయన గతంలో ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ విద్యను ఎంతో బలోపేతం చేసి రాష్ట్రంలో ఎంతో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన లాంటి మేధావిని సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ గురుకుల సెక్రటరీగా నియమిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని తల్లిదండ్రులు ఆయన సేవలు కావాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు.

# డ్యూ లిస్టు ప్రకారం టీకాలు వేయాలి



**సదాశివ నగర్ ఆగస్టు 6 (జనం సాక్షి)** సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.విద్య సందర్శించారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆమె సిబ్బందితో మాట్లాడారు. డ్యూ లిస్ట్ ప్రకారం చిన్న పిల్లలకు టీకాలు వేయించాలని సిబ్బందికి సూచించారు. టీకాల విశిష్టతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. టీకాలకు సంబంధించిన వయల్స్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# వరలక్ష్మీ వ్రత వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం

## నేటి నుంచే ఫల పంచామృత అభిషేకాలు, మంగళద్రవ్యాభిషేకాలు ప్రారంభం

## శుక్రవారం ఉదయం దేవాలయంలో మహాహారతి, ప్రత్యేక పూజలు, సాయంత్రం వరలక్ష్మి వ్రతం





**కరీంనగర్ జిల్లా బ్యూరో,ఆగస్టు 06(జనంసాక్షి)**

కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీమహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీమహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైంది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఈనెల 7, 8 తేదీల్లో గురువారం, శుక్రవారం రోజు లలో శ్రీ మహా శక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచామృతా భిషేకం, మంగళద్రవ్యభిషేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ గురు వారం రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీ గణపతి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచామృతా భిషేకం, మంగళద్రవ్యాభిషేకం జరుగుతుందని, అలాగే 8వ తేదీ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అనంతరం దూప దీపా నైవేద్యం, మహాహారతి, సాయంత్రం 6.30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ఆలయాన్ని మొత్తం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించను న్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఇక్కడి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవాలయానికి తరలివచ్చే అశేష భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండతీవ్రత ఉన్నందున త్రాగునీరు, పెండల్స్, కూలర్స్ ఏర్పాటు చేయనున్నారు. 7, 8 తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వరలక్ష్మీ వ్రత వేడుకలకు సమస్త భక్తులు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ప్రైవేటు స్కూళ్ల మధ్య పోరు..

## మరో యూనియన్ ఏర్పాటుకు రంగం సిద్ధం

## నేడో,రేపో అధికారులను కలవనున్న కొత్త సంఘం బాధ్యులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (జనంసాక్షి)**

వేములవాడలోని ప్రైవేటు స్కూల్ల మధ్య పోరు మొదలైనది.గుర్తింపు పొందిన పాఠశాలలని ఒక సంఘంగా ఉన్నాయి.కానీ గుర్తింపు పొందిన వాటిలో ఎన్ని లోసుగులు ఉన్నాయంటు మరో సంఘం ఆరోపణలు చేసుకుంటున్నారు.కొన్ని పాఠశాలకు అనుమతులు లేవంటూ ఆరోపణలు వచ్చిన ఆ పాఠశాలల యజమాన్యం వేములవాడ ప్రైవేట్ పాఠశాలల వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తుంది.వేములవాడలోని ప్రవేట్ పాఠశాలలు ట్రస్మ ద్వారా తీసుకునే నిర్ణయాలతో ప్రైవేట్ పాఠశాలలకు ఇబ్బందులు రావచ్చు.కొన్ని పాఠశాలలు కొత్త సంఘానికి ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.

**ముందుగా అడహక్ కమిటీ..**

గత ప్రభుత్వ హయాంలో రాజకీయ లబ్ధి కోసమే ఏర్పాటైన ట్రస్మా కు ప్రత్యామ్నాయంగా మరింత బలమైన సంఘం ఏర్పాటు చేయాలన్న దిశగా తెలంగాణ ప్రైవేటు పాఠశాలల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలని వేములవాడలో సన్నాహక సమావేశం జరిగి నట్లుగా విశ్వసనీయ సమాచారం. దీని విధి విధానాలను త్వరలోనే ప్రకటించి ఉన్న సంఘం పేరిట జరుగుతున్న వాటిపై శ్వేతపత్రం విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో అడహక్ కమిటీ ఏర్పాటు చేసి ముందుకెళ్ళనట్లు చర్చ జరుగుతుంది.

**ముందుగా కొన్ని పాఠశాలలపై.**

సంఘం ఏర్పాటు చేసిన తొలి రోజున మండల విద్యాధికారికి వేములవాడలోని అనుమతి పొందిన పాఠశాలలకు ఉన్న అనుమతులపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రైవేట్ పాఠశాలలో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో ప్రైవేట్ పాఠశాలల మధ్య ఏం జరుగుతుందో అని వేములవాడలో జోరుగా చర్చ కొనసాగుతుంది. ప్రవేట్ పాఠశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ఎక్కడ వరకు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే.

# ఇందూరులో..కుళ్లిన మృతదేహం లభ్యం

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 06 (జనం సాక్షి) :**

నిజామాబాద్ నగరంలో కుళ్ళిన మహిళ మృతదేహం బుధవారం లభించింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని స్టేషన్ రోడ్డులో గల ఒక కాంప్లెక్స్ ఎదురుగా రైల్వే శాఖకు చెందిన నిర్మాణుష్య ప్రదేశంలో గుర్తు తెలియని మహిళ చనిపోయి రోజులు గడస్తుండటంతో దుర్వాసన వస్తున్నట్టు స్థానికులు పోలీస్ లకు సమాచారం అందించారు. బుధవారం సాయంత్రం ఒకటవ టౌన్ పోలీస్ లు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వివాహిత అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు గుర్తించారు. మహిళ ఉన్న స్థితిలో ఆమెపై అత్యాచారం, హత్య అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మహిళ హత్యకు గురై నాలుగు నుంచి ఐదు రోజులు గడిచాయని అందుకే కుళ్లిపోయే స్థితిలో ఉందని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కేసు కొలిక్కి తీసుకురావడానికి మిస్సింగ్ కేసులను పరిశీలించే పనిలో పడ్డారు. స్థానిక స్టేషన్ రోడ్డులో అసాంఘీక కార్యక్రమాలకు అడ్డా కావడం తోనే మహిళ హత్య విషయం ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది.

# పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థుల హౌస్‌ల ప్రారంభోత్సవ వేడుకలు

## పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాద రావు




**కరీంనగర్, ఆగస్టు 06 (జనంసాక్షి) :**

బుధవారం రోజున స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణలో భాగంగా మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులను చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో గ్రూపులుగా విభజించారు. ఇట్టి హౌస్ ల ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన కవాతు, పిరమిడ్స్ , సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఈ సంధర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ... ప్రతి విద్యాసంవత్సరం విద్యార్థులు చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో హౌస్ లు (బృందాలు) గా ఏర్పడి విద్యా విషయాలలో గాని , ఆటలు పాటల విషయాలలో గాని, సాంస్కృతిక అంశాలలో గాని పోటీపడం జరుగుతుంది. తద్వారా విద్యార్థులలో క్రమ శిక్షణ, పట్టుదల, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు ఏర్పరచు కుని వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించు కుంటారు. ఈ సంధర్భంగా హౌస్ లకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి చిన్నారులలో ఆత్మ విశ్వాసాన్ని కల్పించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, టి.యస్.వి.రమణ, వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆర్డీవో

**నాగిరెడ్డిపేట,ఆగస్టు 6 జనంసాక్షి:** మండలంలోని గోలిలింగాల గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో పార్థసింహారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాణ్యతతో చేపట్టి త్వరగా పూర్తిచేయాలని తెలిపారు.గ్రామంలో వర్షాకాలంలో ఏలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్,నాయకులు సురేందర్ గౌడ్,మోహన్ రెడ్డి,అశోక్ గౌడ్,కుమార్,మహేష్, రామస్వామి,సాయిలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరారిలో ఉన్న నర్రా సాయిలును వెంటనే రిమాండ్ చేయాలి

## అంబేద్కర్ సంఘం జాతీయ నాయకులు బంగారు సాయిలు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 06 (జనం సాక్షి) :**

బీర్కూర్ గ్రామానికి చెందిన నల్లజెరు జ్యోతికి న్యాయం చేయాలని పరారీలో ఉన్న నర్ర సాయిలును వెంటనే రిమాండ్ చేయాలని అంబేద్కర్ సంఘం జాతియ నాయకులు బంగారు సాయిలు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా బుధవారం అయన కామారెడ్డి జిల్లా బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డిని బాధితురాలు నల్లజేరు జ్యోతితో కలిశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ జ్యోతి కి అన్యాయం జరిగిన మాట వాస్తవమేనని, ఆమెకు తప్పకుండా న్యాయం చేస్తామని డీఎస్పీ హామీ ఇచ్చారని, నాలుగు రోజులలో ఖచ్చితంగా జ్యోతిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి, రిమాండ్ చేస్తామని అన్నారని అయన తెలిపారు. నాలుగు రోజులలో నర్రా సాయిలును అరెస్ట్ చేసి, రిమాండ్ చేయకపోతే చలో బీర్కూర్ కార్యమాన్ని చేపడతామని అయన హెచ్చరించారు. ఇప్పటికే బాధితు లకు అన్యాయం చేసే విధంగా పోలీసులు కేసును తప్పుదోవ పట్టించారని, అమ్మాయిని చీటింగ్ చేసిన వాడిపై 420 సెక్షన్ నమోదు చేయకుండా 84 సెక్షన్ పెట్టడం ఏమిటని అయ న ప్రశ్నించారు. దళిత అమ్మాయిని ప్రేమించి, పెళ్లి చేసుకొని మోసం చేసిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తే, హైకోర్టు ద్వారా పోలీసులకే నోటీసు పంపిన ఘనుడు నర్రా సాయిలు అని అయన హైకోర్టుకు వెళితే మేము దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రజా కోర్టుకు లాగుతామని అయన ధ్వజమెత్తారు. వెంటనే పోలీసులు అట్రాసిటీ కేసు నమోదైన నలుగురిని వెంటనే అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మైనారిటీ సెల్ నాయకులు షేక్ హుస్సేన్, అన్వర్ అలీ, కేశ్పల్లి రవి, అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు దేశాయిపేట్ ప్రశాంత్, కొత్తాబాద్ మాజీ సర్పంచ్ సాయిలు, డివిజన్ నాయకులు దొనకంటి వినోద్, బీర్కూర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు ధన్యవాదాలు

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
 పెద్దపల్లి పట్టణంలోని పెద్ద మజీద్ నుండి అమర్ నగర్ వరకు జరుగుతున్న బిటి రోడ్డు పనులను బుధవారం పెద్దపల్లి కమిషనర్ ఆకుల వెంకటేష్ ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డుల్లో దాదాపు 33 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు,డ్రైనేజ్ లు నిర్మించడం అలాగే దేవిడి నుండి చాకలి ఐలమ్మ విగ్రహం, శంకర్ గంజ్ నుండి జెండా చౌరస్తా వరకు మరియు జెండా చౌరస్తా నుండి శుభాష్ విగ్రహం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తి చేసుకోవడం జరిగింది అని అలాగే పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ వారికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు వ్యాపారస్తులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు .పెద్దపల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నఎమ్మెల్యే విజయ రమణారావు కి మున్సిపల్ తరుపున మరియు పట్టణ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,వర్క్ ఇన్స్పెక్టర్లు బండి అనిల్ కుమార్,వాణి, రాముడు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరెన్సీపై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫొటోను ముద్రించాలి

**- జెరిపోతుల పరశురామ్**




**పెద్దపల్లి,ఆగస్టు 06 (జనంసాక్షి) :**
కరెన్సీపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరశురాం డిమాండ్ చేశారు. కరెన్సీపై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫొటో ముద్రించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి (సిఏపిఎస్-ఎస్) ఆధ్వర్యంలో దేశ వ్యాప్త పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా ఆయన మాట్లాడారు. 1921లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి 1935 ఏప్రిల్ 1 రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఏర్పడిరదన్నారు అన్నారు. జాతీయ జెండా రూపకల్పన కమిటీ ఏర్పడ్డ రోజు జాతీయ జెండాలో అశోక చక్రం పెట్టిన రోజు జూన్ 23 నుండి 26 జనవరి 2026 వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి లక్ష మందితో పోస్ట్ కార్డ్స్ పంపిస్తామని, ఈ అంశం పై పార్లమెంట్లో ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ జాతీయ అధ్యక్షుడు జాన్, ఓబిసి విద్యార్థి విభాగం జాతీయ అధ్యక్షులు కిరణ్, కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధనసమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, చంద్రహాస్, బి.సంపత్ తదితరులున్నారు.



## వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆసుపత్రి డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదు
- ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
- ప్రభుత్వ వైద్యశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి లోని ప్రతి వార్డు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు.ఔట్ పేషెంట్ విభాగంలో ఉదయం 9.30 తర్వాత ఆరుగురు వైద్యులు ఆలస్యంగా రావడం గమనించి ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని మరియు అవసరం అయితే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంట్ మరియు ఆర్. ఎం.ఓ లను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని, ఆసుపత్రి వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యుల హాజరు పై సరైన పర్యవేక్షణ ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో పరిశుభ్రత పెంచుకోవాలని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రీమియం రేంజ్ లో సేవలు మరియు పారిశుద్ధ్య సేవలు కూడా ఉండాలని, దీనికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యులు డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే సిబ్బంది పేషెంట్లతో మర్యాద పూర్వకంగా ఉండాలని ఆదేశించారు.ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఆయూష్ ఆసుపత్రి విభాగం పరిశీలించిన కలెక్టర్ రోగులతో అందుతున్న వైద్య సేవలు గురించి చర్చించారు. ఆయూష్ ఆసుపత్రిలో నెల రోజులకు అవసరమైన మందులు కొనుగోలు చేసి అందుబాటులో పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**- మృతుడు గుర్తుతెలియని వ్యక్తి**

**- మృతుని వివరాలు తెలిసినవారు పెద్దపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వండి**

పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :
మంగళవారం రాత్రి పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి (టీవీఎస్) షోరూం దగ్గరలో కరీంనగర్ కు వెళ్ళు రాజీవ్ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహాన్ని పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి గదిలో భద్రపరిచనైనది.మృతుడి ఆనవాళ్లు : సుమారు 35-40 సంవత్సరాల వయస్సు కలిగి ఎరుపు వర్ణంలో ఉన్నాడు.కుడి ఛాతి మీద త్రిశూలం దమరుకం పచ్చబొట్టు కలదు, ఎడమ భుజంపై త్రిశూలం, కుడి చేతి పై గిటార్, కత్తి, పూలతో కూడిన పచ్చబొట్లు కలవు మృతుడు నలుపు రంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడు .మృతుడికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరు
ఎస్ఐ-పెద్దపల్లి టౌన్: 8712656506 సిఐ పెద్దపల్లి : 8712656505.

## అప్రమత్తంగా ఉండటం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు

**ఎస్సై పుష్పరాజ్**



**సదాశివ నగర్ ఆగస్టు 6 (జనం సాక్షి)**
సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ అప్రమత్తంగా ఉండటం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మధ్యకాలంలో తాళాలు వేసిన ఇండ్లలోనే దొంగతనాలు జరుగుతున్నాయి. అందువలన మీరు ఎక్కడికన్నా బంధువుల వద్ద కానీ ఇతర తీర్థయాత్రలకు గాని బయలు దేరినప్పుడు మీ ఇంట్లో బంధువులను ఉంచి వెళ్లాలని ఎస్సై పుష్పరాజ్ సూచించారు. ఇంట్లో ఎవరినైన ఉంచి వెళ్లాలని అన్నారు. మీ ఇంట్లో రాత్రి ఎవరు లేకపోవడంతో దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారము ఇవ్వాలని సూచించారు .అందరం కలిసి గ్రామాలను సురక్షింగా ఉంచుకుందామని అన్నారు. విలువైన వస్తువులు ఉంటే వెంట తీసుకెళ్లండి లేకుంటే బంధువుల వద్ద నమ్మకమైన వ్యక్తుల వద్ద ఉంచి వెళ్లాలని

## రాష్ట్రానికి సైనిక స్కూల్ తీసుకురండి

**-తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్, బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి పుట్ట భాస్కర్ డిమాండ్**



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 06 (జనం సాక్షి) :**
భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సైనిక పాఠశాలలు భారతదేశం మొత్తంలో 33 ఉన్నాయని, ఈ యొక్క పాఠశాలలలో విద్యార్థులకి శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, దేశభక్తి దేశంలో పాత్ర నిర్వహించే విధంగా శిక్షణను ఇస్తారని దానిని తెలంగాణకు తీసుకొని రావాలని తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్, బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి పుట్ట భాస్కర్ అన్నారు. ఇలాంటి గొప్ప పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యి 10 సంవత్సరాలు గడిచిపోయిన కూడా ఒక్క బడిని కూడా ఏర్పాటు చేసుకోలేకపోయిందని భారతదేశంలోని రాష్ట్రాల్లో ఉన్నటువంటి సైనిక పాఠశాలలు ఉత్తర్ ప్రదేశ్ లో మూడు, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ ,మహారాష్ట్ర, కర్ణాటక, జమ్మూ కాశ్మీర్, హర్యానా, బీహార్ రాష్ట్రాల్లో రెండు, మిగతా రాష్ట్రాలు ఒక్కొక్కటిగా ఉన్నాయని, కానీ తెలంగాణ రాష్ట్రం మాత్రం ఈ పాఠశాలను సాధించు కోలేకపోయిందని, దీనికి కారణాలు ఏవైనా అయినప్పటికీ పాఠశాలకు కావలసిన నిధులు మరియు పరిసర ప్రాంతాలు చాలా అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయని, తెలంగాణలో ఏర్పడిన ప్రభుత్వాలు మాత్రం సైనిక పాఠశాల విషయమై కేంద్ర ప్రభుత్వాన్ని అడగలేక పోతున్నాయని అన్నారు. ఈ పాఠశాల లేకపోవడంతో ప్రతి సంవత్సరం అనేకమంది విద్యార్థులు సైనిక పరీక్షను రాసి మంచి మార్కులను సాధించినప్పటికీ ఇతర రాష్ట్రాల్లో ఉన్నటువంటి పాఠశాలలో వెళ్ళవలసి వస్తున్నదని, అలా వెళ్లినా కూడా 33% సీట్లను మాత్రమే ఇతర రాష్ట్రాల విద్యార్థులకు ఆ రాష్ట్రాలు కేటాయిస్తున్నాయని, 67% సీట్లను వారి రాష్ట్రం విద్యార్థులకు మాత్రమే కేటాయించుకుంటున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో మన రాష్ట్ర విద్యార్థులకి తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. రాబోయే తరాల విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని, మన రాష్ట్రంలో ఈ విషయంపై తెలంగాణ ముఖ్యమంత్రి, మరియు మంత్రులు, ముఖ్యంగా కేంద్ర మంత్రులు, ఎంపీలు ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రానికి సైనిక పాఠశాలను తెచ్చే విధంగా కార్యాచరణ రూపొందించాలని విద్యార్థి సంఘం తరపున విద్యార్థులు, వారి తల్లిదండ్రుల తరపున కోరారు.

## ప్రొఫెసర్ కొత్తపల్లి ఆచార్య జయశంకర్ సర్ త్యాగం చిరస్మరణీయం

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
 ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి పురస్కరించుకుని బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో భాగంగా వారి ఉద్యమ త్యాగం చిరస్మరణీయమని తెలుగు, ఇంగ్లీషు,హిందీ, ఉర్దూ,భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

## విజేత హై స్కూల్ వారి సౌకర్యంతో

**గాంధారి, ఆగస్టు6(జనం సాక్షి)**
గాంధారి మండల కేంద్రంలో మెడికవర్ ఆసుపత్రి నిజాంబాద్, విజేత హై స్కూల్ వారి సౌజన్యంతో గాంధారిలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. గుండెకు సంబంధించిన, జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు వస్తున్నారు. కావున ఈ వైద్య శిబిరాన్ని మహిళా సంఘ సభ్యులు, సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము. ఈసీజీ మరియు మందులు ఉచితంగా ఇవ్వబడును.

# బీసీ బిల్లుపై కేంద్రం ఎందుకు ఆలస్యం సరికాదు

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రం తరపున బీసీ బిల్లు ఆమోదం తెలిపిన కేంద్రం ఎందుకు ఆలస్యం చేస్తోందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఢిల్లీ జంతర్ మంతర్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు న్యాయం కోరుతూ నిర్వహించిన కాంగ్రెస్ పోరుబాట మహాధర్నా సభలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడమే లక్ష్యంగా, సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, కేంద్రానికి నివేదించాం అని,కేంద్రం ఇప్పటికీ ఆ బిల్లును ఆమోదించకుండా కాలయాపన చేయడం బాధాకరం అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ మా హక్కు అని,దాన్ని సాధించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన రాష్ట్ర బీజేపీ నేతలు ఢిల్లీలో యూ టర్న్ తీసుకోవడం పట్ల విప్ స్పందిస్తూ,బిజేపీ నేతలు ఎవరి ఒత్తిడితో తమ వైఖరిని మార్చుకున్నారు? వారి మౌనం బీసీలను నిరాశపరిచింది అంటూ నిలదీశారు.అలాగే బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చే వరకూ పోరాటం ఆగదని, ఇది తాత్కాలిక ఉద్యమం కాదని, బీసీల న్యాయహక్కులను సాధించేవరకు కాంగ్రెస్ పార్టీ వెనక్కి వెళ్లదని స్పష్టం చేశారు.

# వేములవాడ రోడ్ వెడల్పు పనులతో తీవ్ర ఇబ్బందులు

## సీపీఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు



**వేములవాడ (జనంసాక్షి):**
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఎదురుగా చేపట్టిన రోడ్ వెడల్పు పనుల తీరుపై సీపీఐ పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. రోడ్ పనుల నేపథ్యంలో పలు భవనాలను కూలగొట్టి, వాటి మట్టిని స్థానికంగా వదిలేయడం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని సీపీఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు అన్నారు. మట్టిని తొలగించకుండ ఉంచడం వల్ల రహదారి పూర్తిగా వాహనాల రాకపోకలు, పాదచారుల నడకకూ తీవ్ర ఆటంకం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల ముందు మట్టి మేడలు ఏర్పడటం వల్ల నివాసితులు రోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కనీసం తాగునీరు, దినసరి అవసరాల కోసం బయటకు వెళ్లాలన్నా సవాలుగా మారిందన్నారు. ప్రభుత్వం అధికారికంగా రోడ్ వెడల్పు పనులను చేపట్టినా, ప్రజలకు దారితీసే మట్టిని తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం బాధాకరమని ఆయన మండిపడ్డారు.
రాష్ట్ర ప్రభుత్వం, అలాగే జిల్లా కలెక్టర్ సరైన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోందని విమర్శించారు. కూలగొట్టిన ఇంటి యజమానులకు తగిన నష్టపరిహారం చెల్లించడమే కాకుండా, ప్రభుత్వం హామీ ఇచ్చిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను వెంటనే అందజేయాలని సీపీఐ డిమాండ్ చేసింది.
రాత్రి సమయాల్లో కూల్చిన ప్రాంతాల్లో వీధిలైట్లులేక ప్రజలు, ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు భయాందోళనకు గురవుతున్నారని, ఇది ప్రజా భద్రతకు చెందిన అంశమని కడారి రాములు స్పష్టంచేశారు. ప్రజల శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీపీఐ కార్యదర్శి ఎల్ల దేవరాజు, నాయకులు కోరేపు క్రాంతి, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఆసుపత్రి డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదు**

**- ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి - ప్రభుత్వ వైద్యశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం ఉదయం 9 గంటలకు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి లోని ప్రతి వార్డు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు.ఔట్ పేషెంట్ విభాగంలో ఉదయం 9.30 తర్వాత ఆరుగురు వైద్యులు ఆలస్యంగా రావడం గమనించి ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని మరియు అవసరం అయితే క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని మెడికల్ సూపరింటెండెంట్ మరియు ఆర్. ఎం.ఓ లను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని, ఆసుపత్రి వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యుల హాజరు పై సరైన పర్యవేక్షణ ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో పరిశుభ్రత పెంచుకోవాలని, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రీమియం రేంజ్ లో సేవలు మరియు పారిశుధ్య సేవలు కూడా ఉండాలని, దీనికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యులు డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే విదంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే సిబ్బంది పేషెంట్లతో మర్యాద పూర్వకంగా ఉండాలని ఆదేశించారు.ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఆయూష్ ఆసుపత్రి విభాగం పరిశీలించిన కలెక్టర్ రోగులతో అందుతున్న వైద్య సేవలు గురించి చర్చించారు. ఆయూష్ ఆసుపత్రిలో నెల రోజులకు అవసరమైన మందులు కొనుగోలు చేసి అందుబాటులో పెట్టడం జరిగిందని తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో బీఎస్పీ ని బలోపేతం చేయాలి

**- బీఎస్పీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన నేతలు**

**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య పిలుపునిచ్చారు.బుధవారం పెద్దపల్లిలోని బీఎస్పీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్ఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరై మాట్లాడుతూ బీఎస్పీ ని మరింత బలోపేతం చేయడానికి వెంటనే మండల,సెక్టార్,బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా కృషి చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న తీరును ప్రజలకు వివరించాలని నేతలు కోరారు.అలాగే, బీసీ ప్రజలను మోసం చేయడానికి ఇతర పార్టీలు పడుతున్న కుట్రలను కూడా ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే,వెంటనే బీసీ జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి,వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, జిల్లా సీనియర్ నాయకులు గొట్టే రాజు, పాగుల ఆనంద్, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్ఛార్జి సిపెల్లి కొమురయ్య, రామగుండం ఇన్ఛార్జి జింక ఉదయ్, కోశాధికారి మల్లరపు రవికుమార్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారదా, బీవీపీ జిల్లా కమిటీ సభ్యులు మచ్చ రాహుల్, మచ్చ రవితేజ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 06(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.